నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 30-9-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:49 పేజీలు: 4 వెల: రూ.1/-

కరోనా సంక్షోభంలోనూ ఆగని సంక్షేమం

హైరాబాద్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల ప్రదర్శనను తిలకించిన మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి ఉన్నారు.

అన్ని వర్గాలకు అండగా నిలిచిన కెసిఆర్ సర్కార్
బతుకమ్మ చీరల ప్రదర్శనను ప్రారంభించిన కెటిఆర్
వచ్చేనెల 9నుంచి మహిళా సంఘాల ద్వారా చీరెల పంపిణీ

హైదరాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): కరోనా లాంటి సంక్షభంలోనూ తెలంగాణలో ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆగలేదని మంత్రి కెటిఆర్ అన్నారు. రైతులకు మొదలు చేనేత వరకు అందరికి డబ్బులు అందాయన్నారు. ప్రభుత్వానికి మతాలతో సంబంధం లేదని అందరి పండగలకు చీరలు పంపిణీ

చేస్తున్నామని అన్నారు. చేనేతను ఆదుకునేందుకు బతుకమ్మ చీరలు ఎంతగానో దోహదపడు తున్నాయన్నారు. నగరంలోని టూరిజం ప్లాజాలో బతుకమ్మ చీరల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరలను మంత్రి కేటీఆర్ ప్రారంబించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులు బతుకమ్మ చీరలను మరమగ్గాలపై తయారు చేశారు. ఈ ఏడాది 287 విభిన్నమైన డిజైన్స్‌లలో బతుకమ్మ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు చీరలను చీరలు సిద్ధంగా ఉన్నాయి. బంగారు, వెండి జరీ అంచులతో పాలిస్టర్ పిలిమెంట్ నూలు చీరలను తయారీ చేశారు. దాదాపు రూ.317.81 కోట్ల వ్యయంతో ప్రభుత్వం చీరలను తయారు చేయించింది. కోటికి పైగా చీరలను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలకు చీరలు చేరాయి. అక్టోబర్ రెండో వారంలో తెలంగాణ ఆడపడుచులకు చీరలను పంపిణీ చేయనున్నారు. కరోనా కారణంగా మహిళాసంగాల ద్వారా వీటిని పంపిణీ చేయిస్తామని కెటిఆర్ అన్నారు. అధికారి శైలజా అయ్యర్ ప్రత్యేక శ్రద్ధతో డిజైన్లు చేయించారని అభినందించారు. బతుకమ్మ పండుగకు చిరు కానుకగా పంపిణీ చేయనున్నారు. ఉద్యమ సమయంలోనే నేతన్నల కష్టాలను స్వయంగా చూశారు. ఒక్క నెలలో ఏడుగురు నేతన్నలు ఆత్మహత్య చేసుకోవడం చూసి ఆయన చలించిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారాల కోసం కృషి చేస్తున్నారు. నేతన్నలకు పని కల్పించి వారికి ఆదాయం పెంచాలని సీఎం భావించారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే 1200 కోట్ల రూపాయాల బడ్జెట్‌ను చేనేత జౌళి శాఖకు కేటాయించారు. పవర్ లూమ్స్‌కు చేతి నిండా పని కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది కోటి చీరలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. 2017లో 220 కోట్ల రూపాయాలు, 2018లో 280 కోట్ల రూపాయాలు, 2019లో 313 కోట్లు, 2020లో 317.81 కోట్లు బతుకమ్మ చీరలకు వెచ్చిస్తున్నామని చెప్పారు. 26 వేల పవర్ లూమ్స్‌కు పని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వేలాది నేతన్నల కుటుంబాలకు ఉపాధి కల్పించాం. ఒక్క బతుకమ్మ చీరలకే రూ. 1033 కోట్లు ఖర్చు పెట్టింది. ఈ నాలుగేళ్లలోనే నాలుగు కోట్ల చీరలను పంపిణీ చేసింది. 30 లక్షల మీటర్ల గుడ్డను ఉత్పత్తి చేయడం జరిగింది. ప్రభుత్వ స్కూల్ యూనిఫాం కూడా పవర్ లూమ్స్ ద్వారానే ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీలు, ఇతర ఐసీడీఎస్ సిబ్బందికి చెందిన చీరలు, కేసీఆర్ కిట్‌లో ఇచ్చే చీరలను కూడా పవర్ లూమ్స్ ద్వారానే ఉత్పత్తి అవుతున్నాయి. దీంతో నేతన్నల ఆత్మహత్యలు లేవు. రైతు, నేతన్న ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది అని పేర్కొన్నారు. నేతన్న భవిష్యత్ భద్రంగా ఉంటుందన్నారు. బతుకమ్మ పండుగకే కాదు, రంజాన్, క్రిస్మస్ పండుగలకు కూడా చీరలు పంపిణీ చేస్తున్నామని మంత్రి కేటీఆర్ చెప్పారు.

నేతన్నల కష్టాలేంటో సీఎం కేసీఆర్‌కు బాగా తెలుసన్నారు. ఉద్యమ సమయంలోనే నేతన్నల కష్టాలను స్వయంగా చూశారు. ఒక్క నెలలో ఏడుగురు నేతన్నలు ఆత్మహత్య చేసుకోవడం చూసి ఆయన చలించిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారాల కోసం కృషి చేస్తున్నారు. నేతన్నలకు పని కల్పించి వారికి ఆదాయం పెంచాలని సీఎం భావించారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే 1200 కోట్ల రూపాయాల బడ్జెట్‌ను చేనేత జౌళి శాఖకు కేటాయించారు. పవర్ లూమ్స్‌కు చేతి నిండా పని కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది కోటి చీరలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. 2017లో 220 కోట్ల రూపాయాలు, 2018లో 280 కోట్ల రూపాయాలు, 2019లో 313 కోట్లు, 2020లో 317.81 కోట్లు బతుకమ్మ చీరలకు వెచ్చిస్తున్నామని చెప్పారు. 26 వేల పవర్ లూమ్స్‌కు పని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వేలాది నేతన్నల కుటుంబాలకు ఉపాధి కల్పించాం. ఒక్క బతుకమ్మ చీరలకే రూ. 1033 కోట్లు ఖర్చు పెట్టింది. ఈ నాలుగేళ్లలోనే నాలుగు కోట్ల చీరలను పంపిణీ చేసింది. 30 లక్షల మీటర్ల గుడ్డను ఉత్పత్తి చేయడం జరిగింది. ప్రభుత్వ స్కూల్ యూనిఫాం కూడా పవర్ లూమ్స్ ద్వారానే ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీలు, ఇతర ఐసీడీఎస్ సిబ్బందికి చెందిన చీరలు, కేసీఆర్ కిట్‌లో ఇచ్చే చీరలను కూడా పవర్ లూమ్స్ ద్వారానే ఉత్పత్తి అవుతున్నాయి. దీంతో నేతన్నల ఆత్మహత్యలు లేవు. రైతు, నేతన్న ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది అని పేర్కొన్నారు. నేతన్న భవిష్యత్ భద్రంగా ఉంటుందన్నారు. బతుకమ్మ పండుగకే కాదు, రంజాన్, క్రిస్మస్ పండుగలకు కూడా చీరలు పంపిణీ చేస్తున్నామని మంత్రి కేటీఆర్ చెప్పారు.

దుబ్బాక ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల
నవంబర్ 3న పోలింగ్.. 10న కౌంటింగ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సిద్దిపేటతో పాటు దేశంలోని పలు అసెంబ్లీల్లో ఖాళీలకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 3న దుబ్బాక నియోజకవర్గానికి పోలింగ్ నిర్వహించ నున్నారు. 10న కౌంటింగ్ జరగనుంది. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ అక్టోబర్ 16. నామినేషన్లను 17న పరిశీలిం చనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అక్టోబర్ 19గా ప్రకటించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అకాల మరణంతో దుబ్బాక ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే ఆయా పార్టీలు ప్రచార పర్వాన్ని మొదలు పెట్టాయి. ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో వెంటనే దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది.

బీహార్ ఎన్నికల బరిలో ఎంఐఎం
సమాజ్‌వాదీ జనతాదళ్ డెమోక్రటిక్ పార్టీతో పొత్తు

హైదరాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ బరిలోకి దిగనున్నది. దేవేంద్ర ప్రసాద్ యాదవ్‌కు చెందిన సమాజ్‌వాదీ జనతాదళ్ డెమోక్రటిక్ పార్టీతో కలిసి కూటమిగా ఏర్పడినట్లు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. సీఎం నితీశ్ కుమార్ పాలన వల్ల బీహార్ ప్రజలు అలసిపోయారని, కొత్త ఆప్షన్ కావాలని ఆ రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నట్లు ఓవైసీ వెల్లడించారు. బీహార్ ప్రజలకు తాము మంచి ఆప్షన్ ఇవ్వగలమని ఆయన అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అక్టోబర్ 28, నవంబర్ 3, 7 తేదీల్లో మొత్తం మూడు దశల్లో బీహార్ ఎన్నికలు జరగనున్నాయి. బీహార్ ఎన్నికల్లో బీజేపీ, జేడీయూలు కూటమిగా పోటీ చేయనున్నాయి. ఇక ఆ రాష్ట్రానికి చెందిన రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ.. బీఎస్పీ, జన్‌వాదీ సోషలిస్టు పార్టీలతో ఎన్నికల సమరంలోకి దిగనున్నది. రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ చీఫ్ ఉపేంద్ర కుశ్వాహా ఈ విషయాన్ని వెల్లడించారు.

బాబ్రీ విధ్వంసం కేసులో నేడు తుది తీర్పు
కోర్టుకు హాజరు కావాలని బిజెపి పెద్దలకు నోటీసులు
రాష్ట్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలకు ఆదేశాలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో ఈనెల 30వ తేదీన బుధవారం తుది తీర్పు వెలుబడనున్నది. ఈ నేపథ్యంలో అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను పెంచాలంటూ ఆదేశించారు. సీబీఐకి చెందిన లక్నో ప్రత్యేక కోర్టు బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో నేడు తీర్పును ఇవ్వనున్నది. ఈ తీర్పు వల్ల శాంతి, భద్రతలపై సమస్య తలెత్తే ప్రమాదం ఉందని, రెండు వర్గాల చెందిన వారు అల్లర్లకు దిగే అవకాశం ఉందని, అందుకే భద్రతను పెంచాలంటూ కేంద్రం తన ఆదేశాల్లో పేర్కొన్నది. రామజన్మభూమి - బాబ్రీ మసీదు కేసులో నిందితులు దోషులుగా తేలుతారని కొన్ని ముస్లిం సంఘాలు భావిస్తున్నాయని, ఒకవేళ తీర్పు వారి పక్షం లేకుంటే దాడులు జరిగే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వం తన ఆదేశాల్లో పేర్కొన్నది. మతపరంగా సున్నితంగా ఉండే జిల్లాల్లో భద్రతను పెంచాలని కేంద్రం సూచించింది. బీజేపీ సీనియర్ నేతలు ఎల్ కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి, కళ్యాణ్ సింగ్, ఉమా భారతిలు ఈనెల 30వ తేదీన కోర్టుకు హాజరు కావాలని ఇటీవల కోర్టు ఆదేశాలు జారీ చేసింది. 1992, డిసెంబర్ 6వ తేదీన అయోధ్యలో కరసేవకులు 16వ శతాబ్దానికి చెందిన మసీదును ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అద్వానీతో పాటు ఇతరులపై నేరపూరిత కుట్ర కింద ప్రత్యేక సీబీఐ కోర్టు అభియోగాలు నమోదు చేసింది. అద్వానీతో పాటు ఇతరులపై కుట్రపూరిత ఆరోపణలను సీబీఐ కోర్టు 2001లో కొట్టివేసింది. దాన్ని 2010లో అలహాబాద్ కోర్టు సమర్థించింది. అయితే అలహాబాద్ కోర్టు తీర్పును సుప్రీం ఓవర్‌రూల్ చేసింది. 2017లో అద్వానీతో పాటు ఇతరులపై నమోదు అయిన నేరపూరిత అభియోగాలను రిస్టోర్ చేయాలని ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీంకోర్టు ఆ కేసులో ఆదేశించింది. మరోవైపు తీవ్ర జ్వరంతో ఉమాభారతి ఆస్పత్రిలో చేరారు.

ఏ క్షణమైనా గ్రేటర్ ఎన్నికలు వచ్చే అవకాశం
అందరూ సన్నద్ధంగా ఉండాలి
కొందరు కార్పొరేటర్ల పనితీరుపై అసహనం
ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేటర్‌లతో మంత్రి కేటీఆర్ సమావేశం

హైదరాబాద్,సెప్టెంబర్29 (ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని మంత్రి కెటిఆర్ పార్టీ నేతలను ఆదేశించారు. నవంబర్‌లోగానే ఎన్నికలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు

గ్రేటర్ ఎన్నికలు,పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని ,మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

ఒకటి రెండు నెలలు ముందే రావచ్చని.. అందరూ సిద్ధంగా ఉండాలని చెప్పారు.ఈ తరుణంలో అధికార, ప్రతిపక్ష పార్టీల పెద్దలు అభ్యర్థుల వేట సాగిస్తున్నారు. మంగళవారం నాడు జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలతో మంత్రి కేటీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.. జీహెచ్ఎంసీలో ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులను హైదరాబాద్‌కు రప్పించిన ప్రభుత్వం టీఆర్ఎస్ అని ఆయన చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో జీహెచ్ఎంసీలో వివిధ కార్యక్రమాలు చేపట్టామని.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి కార్పొరేటర్లు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిట్టింగ్ కార్పొరేటర్ల పని తీరుపై కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రేటర్‌లో 15 మంది కార్పొరేటర్ల పనితీరు బాగోలేదని.. పని తీరు మార్చుకోవాలని ఆయన ఒకింత హెచ్చరించారు. సమస్యలుంటే ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి ఇప్పటికి 60వేల కోట్ల రూపాయలు వెచ్చించామన్న కేటీఆర్.. కార్పోరేట్ లకు ఇంకా సమస్యలు ఉంటే ఎమ్మెల్యేల దృష్టి కి తీసుకురావాలని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండాలని, గల్లీ గల్లీ తిరిగి సమస్యలు తెలుసుకొని తెలియజేయాలని సూచించారు. ప్రతి కార్పోరేటర్ 3 వేల గ్రాడ్యుయేట్ ఓట్లు నమోదు చేయించాలని, అక్టోబర్1 న ప్రజాప్రతినిధులు అందరూ ఓటు నమోదు చేసుకోవాలని కేటీఆర్ అన్నారు.హైదరాబాద్ నగరంలో గత ఐదేండ్లుగా జరిగిన అభివృద్ధి గురించి ఒక ప్రగతి నివేదికను రూపొందించి విడుదల చేస్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం గత ఐదేండ్లుగా హైదరాబాద్ నగరానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి కేటీర్ చెప్పారు. వేల కోట్ల రూపాయలతో తాగునీటి ఇబ్బందులు తొలగించడంతోపాటు వందల కోట్ల రూపాయలతో రోడ్లను అభివృద్ధిపరచిందని తెలిపారు. అంతేగాక లక్షల కోట్ల పెట్టుబడులను హైదరాబాద్‌కు రప్పించిందన్నారు. హైదరాబాద్ నగరంలో వివిధ కార్యక్రమాల కోసం ఐదేండ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం 67 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని చెప్పారు. గత ఐదేండ్లుగా హైదరాబాద్ నగరంలో చేపట్టిన కార్యక్రమాలు, పథకాలు, మౌలిక వసతులకు సంబంధించిన అన్ని రకాల సమాచారాన్ని ఒకచోట చేకూర్చి ప్రగతి నివేదిక విడుదల చేస్తామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రగతి నివేదిక తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా ఉండబోతుందని చెప్పారు. జీహెచ్ఎంసి పరిధిలో ఇన్ని రోజులుగా చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని కార్పొరేటర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ధరణి పోర్టల్‌లో వ్యవసాయేతర ఆస్తుల నమోదుకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కార్పొరేటర్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలను మంత్రి కేటీఆర్ కోరారు. రిజిస్ట్రేషన్లు, ఆస్తులపై హక్కులకు సంబంధించిన అన్ని సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని చెప్పారు. స్థిరాస్తుల పైన యాజమాన్య హక్కులు కల్పించడానికి చేపట్టే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉంటుందన్నారు. ఇక, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్న ఓటరు నమోదు కార్యక్రమంలో అందరూ పాలుపంచుకోవాలని మంత్రి కేటీఆర్ మంత్రులు, ఎమ్మెల్యేలకు సూచించారు. హైదరాబాద్ నగరంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని మరింత పెంచేందుకు, నగరంలో ఉన్న గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయించేందుకు సీరియస్‌గా పనిచేయాలని నగర ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఇందులో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహ్మూద్ అలీ, తలసాని, మేయర్ బొంతు రామ్మోమన్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ మార్కెట్‌తో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు
పంటలను ఎక్కడైనా అమ్ముకునే వెసలుబాటు
రైతుల ఆకాంక్షలను దెబ్బతీసేలా విపక్షాల చర్యలు
ట్రాక్టర్ తగులబెట్టడం రైతులను అవమానించడమే
-నమామి గంగే కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): ఓపెన్ మార్కెట్‌లో రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. మధ్యవర్తులు, దళారులు లాభం పొందే విధంగా ప్రతిపక్షాల చర్యలు ఉన్నాయని మోదీ విమర్శించారు. నూతన వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలోని ఇండియా గేటు వద్ద ట్రాక్టర్‌ను దహనం చేసిన ఘటనను ప్రధాని మోదీ తప్పుపట్టారు. ఇన్నాళ్లూ పూజించిన మెషీన్లు, పరికరాలకు ఇప్పుడు నిప్పుపెట్టి రైతులను అవమానిస్తున్నారని ఆయన అన్నారు. రైతుల స్వేచ్ఛను వారు హరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లో నామామి గంగే మిషన్ కింద పలు ప్రాజెక్టులను మంగళవారం ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో రైతులు, కార్మికులు, ఆరోగ్యానికి సంబంధించి సంస్కరణలు తీసుకువచ్చినట్లు మోదీ తెలిపారు. తాము తెచ్చిన సంస్కరణలతో కార్మికులు, యువత, మహిళలు, రైతులు బలోపేతం అవుతారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కానీ కొందరు తమ స్వార్థం కోసం ఎలా ఆ చట్టాలను వ్యతిరేకిస్తున్నారో దేశ ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎవరికైనా తమ ఉత్పత్తులను అమ్ముకునే హక్కును రైతులకు కల్పించినట్లు ప్రధాని తెలిపారు. రైతులకు తాము హక్కులు కల్పిస్తుంటే.. వాటిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. కనీస మద్దతు ధరపై విపక్షాలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ప్రధాని అన్నారు. ప్రతి పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, తమ పంటను ఎక్కడైనా అమ్ముకునే విధంగా రైతుకు స్వేచ్ఛ కల్పిస్తామని ప్రధాని చెప్పారు. అయితే కొందరు ఈ స్వేచ్ఛను తట్టుకోలేకపోతున్నట్లు తెలిపారు. నల్ల ధనం ఆర్జించే వారి ప్రయత్నాలకు గండిపడినట్లు మోదీ ఆరోపించారు. నమామీ గంగా మిషన్ కింద ఉత్తరాఖండ్ రాష్ట్రంలో 6 మెగా ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీల్లో పానీ సమితుల ఏర్పాటు ద్వారా జల జీవన్ మిషన్ కార్యక్రమం కింద ప్రతి ఇంటికి జలం నినాదంతో రక్షిత మంచినీరు అందించాలనే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ కార్యక్రమ లోగోను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. జగజీత్ పూర్, హరిద్వార్, రిషికేష్, లక్కడ్ ఘాట్ లలో ఎస్టీపీతోపాటు రక్షిత మంచి నీటి పథకాలకు ప్రధాని శంకుస్థాపన చేసారు. హరిద్వార్- రిషికేష్ జోన్‌లో 80 శాతం వ్యర్థజలాలు గంగానదిలో వృథాగా పోతున్నాయని, వాటిని ఎస్టీపీల ద్వారా మళ్లించి గంగా నదిని పరిశుభ్రంగా ఉంచుతామని ప్రధాని చెప్పారు. చోర్పానీ, బద్రీనాథ్ ప్రాంతాల్లో మూడు ఎస్టీపీలకు ప్రధాని మంగళవారం శంకుస్థాపన చేసారు.గంగా అవలోకన్ పేరిట మొట్టమొదటి మ్యూజియాన్ని ప్రధాని ప్రారంభించారు. హరిద్వార్ లోని చండీఘాట్‌లో గంగా అవలోకన్ మ్యూజియాన్ని ఏర్పాటు చేశారు. క్లీన్ గంగా ప్రాజెక్టులతోపాటు వన్యప్రాణుల సంస్థను ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు.

కరోనా వ్యాక్సిన్ తయారీకి మనకే ఎక్కువ అవకాశాలు
శాంతాబయోటెక్‌ను సందర్శించిన గవర్నర్

హైదరాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): ప్రధాని మోదీ చెప్పినట్లు భారత్‌లోనే కరోనా వ్యాక్సిన్ తయారీకి అవకాశాలు ఎక్కువ అని గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ పేర్కొన్నారు. శామీర్‌పేటలోని భారత్ బయోటెక్ సంస్థను గవర్నర్ మంగళవారం సందర్శించారు. కొవిడ్ వ్యాక్సిన్ తయారీలో భాగస్వాములైన శాస్త్రవేత్తలతో గవర్నర్ మాట్లాడారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలు వ్యాక్సిన్‌పై అత్యంత శ్రద్ధ పెట్టి పని చేస్తున్నారని తెలిపారు. వ్యాక్సిన్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా వ్యాక్సిన్ తయారీపై దృష్టి పెట్టారని చెప్పారు. తక్కువ ధరలోనే వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. భారత్ బయోటెక్ ప్రపంచ వ్యాప్తంగా వ్యాక్సిన్లు పంపిణీ చేస్తోందని గవర్నర్ పేర్కొన్నారు.

అథ్లెట్స్‌కు మంత్రి సన్మానం

హైదరాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): రవీంద్ర భారతిలో జాతీయ స్థాయి క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం జరిగింది. జాతీయ అథ్లెట్స్ దీప్తి, నందిని, మహేశ్వరిని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు. ముగ్గురు క్రీడాకారిణులకు ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేసిన మంత్రి వారికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని క్రీడా హబ్‌గా మారుస్తామని చెప్పారు. పారిశ్రామికవేత్తలు ఒక్కో క్రీడను దత్తత తీసుకోవాలని మంత్రి కోరారు.

మహబూబా ముఫ్తీ నిర్బంధంపై సుప్రీం విచారణ
ఇంకెంతకాలం నిర్బంధంలో ఉంచుతారని ప్రశ్న
రెండు వారాల్లోగా వివరాలు సమర్పించాలని ప్రభుత్వానికి ఆదేశం

న్యూఢిల్లీ,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీని ఇంకా ఎంత కాలం గృహ నిర్బంధంలో ఉంచుతారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఏ ఆదేశం ప్రకారం, ఏ ఉద్దేశంతో ఆమెను నిర్బంధంలో ఉంచుతున్నారని జమ్ముకశ్మీర్ పాలనా యంత్రాంగాన్ని నిలదీసింది. మెహబూబా ముఫ్తీ విడుదల కోసం ఆమె కుమార్తె ఇల్తిజా ముఫ్తీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన తల్లిని నిర్బంధించడం అక్రమమని ఆరోపించారు. దీనిపై తాను గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు జమ్ముకశ్మీర్ అధికారులు కోర్టుకు ఇంత వరకు సమాధానం ఇవ్వలేదని విమర్శించారు. కోర్టు పట్ల అధికారులకు ఉన్న గౌరవాన్ని ఇది తెలియజేస్తున్నదని ఎద్దేవా చేశారు. తన తల్లిని కలిసేందుకు కుటుంబ సభ్యులను అధికారులు అనుమతించడంలేదని ఫిర్యాదు చేశారు. ముఫ్తీని కోర్టులో ప్రవేశపెట్టేందుకు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు కోసం కోర్టు అనుమతి కోరారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ ఆధ్వర్యంలోని ధర్మాసనం మంగళవారం ఈ పిటిషన్‌పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరిపింది. మెహబూబా ముఫ్తీని ఇంకా ఎంత కాలం గృహ నిర్బంధంలో ఉంచుతారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రశ్నించింది. దీంతో కొంత సమయం ఇవ్వాలని ఒక వారంలోపు దీనిపై వివరణ ఇస్తామని ఆయన చెప్పారు. దీంతో కోర్టు రెండు వారాలు గడువు ఇచ్చింది. మెహబూబా ముఫ్తీ కుమార్తె, కుమారుడు ఆమెను కలిసేందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని తెలిపింది. తదుపరి విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేసింది. జమ్ముకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం గత ఏడాది ఆగస్టు 5న రద్దు చేయడంతోపాటు ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ సందర్భంగా ఎలాంటి అల్లర్లు జరుగకుండా మాజీ సీఎంలు ఫరూక్ అబ్దుల్లా, ఆయన కుమారుడు ఒమర్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీతోపాటు రాజకీయ పార్టీల నేతలను గృహ నిర్బంధంలో ఉంచింది. ప్రజా రక్షణ చట్టం కింద ఫరూక్ అబ్దుల్లాను సుమారు ఏడాది వరకు గృహ నిర్బంధంలో ఉంచి రెండు నెలల కిందట విడుదల చేసింది

నేటినిజం
బుధవారం 30-9-2020

బిజెపిలో అధికార విస్తరణ కాంక్ష

భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో పాగా వేయడం...అంతటా తన అధికారాన్ని విస్తరించడం అన్నది బిజెపి లక్ష్యం. అందుకోసం మనం గతాన్ని పరిశీలిస్తే దాని దూకుడును గమనించవచ్చు. మొన్నటికి మొన్న రాజస్థాన్‌లో చేసిన ప్రయోగం విఫలం అయినా..అది వాయిదా పడిందనే అనుకోవాలి. మరోమారు అక్కడ ఏదో రూపంలో కాంగ్రెస్‌లో సంక్షోభం పుట్టించి.. మళ్లీ అక్కడి బిజెపి అధికారంలోకి రావడం ఖాయం. అలా జరిగే వరకు బిజెపి నాయకత్వం విశ్రమించదు. ఉత్తరాదిలో పట్టు సాధించిన బిజెపి దక్షిణాదిలోనూ పట్టు సాధించేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ప్రయత్నాల్లో ఎక్కడా అలసట కానరావడం లేదు. అక్కడక్కడా ఇబ్బందులు వచ్చినా వాటిని తుడిచి పెట్టుకుని ముందుకు సాగుతోంది. బిజెపి వ్యవహారాలను చూస్తున్న వారికి ఇదంతా అక్రమంగా, అప్రజాస్వామికంగా కనిపించవచ్చు. బిజెపిని అసహ్యించుకోవచ్చు. బురదను చూసినట్లు చూడవచ్చు. కానీ అందులోంచే కమలం ఉద్భవిస్తుందని చెప్పి ముందుకు సాగడం ఇప్పుడున్న బిజెపి లక్ష్యం..లక్షణం కూడా. గతంలో వాజ్‌పేయ్,అద్వానీల కాలం వేరు. మోడీ హయాంలో ఉన్న కాలం వేరు. పార్టీని విస్తరించడానికి పాతుకుని పోవడానికి ఎలాంటి చర్యలకైనా వెనకాడని లక్ష్యాలతో బిజెపి ఉంది. ఇటీవల బిజెపి కార్యవర్గాన్ని కూర్చారు. అందులో కొందరికి అవకాశాలు ఇచ్చారు. వీరంతా పార్టీకి లోబడి ఫలితాలు రాబట్టేలా పనిచేస్తే ఉంటారు. లేకుంటే పోతారు. కొత్త సామాజిక వర్గాలను చేర్చుకుని వారికి అవకాశాలు కల్పించడం బిజెపికి చారిత్రక అవసరం. పశ్చిమబెంగాల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో పాగా వేయాలన్న పట్టుదల బిజెపిలో ఉంది. ఈ రాష్ట్రాల్లో అరాచక పాలన, మతతత్వ ధోరణులు పెచ్చరిల్లిపోయాయన్న బూచి చూపి అక్కడ బిజెపి ప్రజలకు చేరువయ్యేందుకు అనేక కార్యక్రమాలను చేస్తోంది. ఇందులో భాగంగానే నడ్డా టీమ్‌లో కొత్తవారికి, యువకులకు అవకాశాలు లభించాయి. బిజెపిలో గత ఎన్నికల ముందే చేరి ఎంపీగా విజయం సాధించిన తేజస్వి సూర్యకు యువమోర్చా బాధ్యతలు అప్పగించడం యువతకు స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు. అదే విధంగా మహిళలకు కూడా అత్యంత కీలకమైన బాధ్యతలు అప్పగించారు. దక్షిణాదిన పాగా వేసేందుకు కమలం జాతీయ నాయకత్వం ఎప్పటి నుంచో మాస్టర్ ప్లాన్ వేసింది. దానిని చాపకింద నీరులా అమలు చేస్తోంది. రాష్ట్రాల్లోని బలమైన సామాజిక వర్గ నేతలను ఆకర్షించడం ద్వారా కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చడంతోపాటు పాతుకుపోవడం అన్నది పార్టీ లక్ష్యంగా సాగుతోంది. తెలంగాణలో అధికార టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అన్న విధంగా ప్రజల్లోకి వెళ్లాలని జాతీయ నాయకత్వం సంకల్పించింది. మాజీ మంత్రి డీకే అరుణను ఏడాది కిందట చేర్చుకోవడం ద్వారా మహబూబ్‌నగర్ నుంచి బరిలోకి దింపింది. కొద్దిపాటి ఓట్ల తేడాతో ఆమె ఓటమి చవిచూసినా, మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గంలో పార్టీకి ఓటుబ్యాంకు పెరిగిందన్న విషయాన్ని అగ్ర నాయకత్వం గుర్తించింది. డీకే అరుణకు జాతీయ స్థాయిలో పదవి కట్టబెట్టడం, లక్ష్మణ్‌కు జాతీయ స్థాయిలో పదవి కట్టడబెట్టడం వంటివన్నీ తెలంగాణలో కెసిఆర్ పీఠం కిందకు నీల్లు తెచ్చేలా వ్యూహం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇలా అన్ని రాష్ట్రాల్లోనూ బిజెపి పని చేస్తుంది. ఎపిలో పురంధేశ్వరికి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిని కట్టబెట్టడం కూడా ఇందులో భాగమే. తెలంగాణతో పాటు ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లో పట్టున్న సామాజిక వర్గాలకు చేరువ కావడంతోపాటు ఆయా ప్రాంతాల్లో పట్టు పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. రెడ్డి, బీసీ సామాజిక వర్గాలపై జాతీయ నాయకత్వం దృష్టి సారించింది. ఇందుకు అనుగుణంగా ఆయా సామాజికవర్గాల్లోని సీనియర్ నేతలకు పార్టీ పదవులతో బాధ్యతలను అప్పగించింది. బీసీల నేతగా గుర్తింపు ఉన్న

ఆర్.కృష్ణయ్యను పార్టీలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా ఎప్పటినుంచో ప్రచారం సాగుతోంది. బిజెపిలో బాధ్యతలు అంత సులభంగా రావు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ పదవుల్లో ఉన్నవారు రాత్రింబగళ్లు పార్టీ సిద్ధాంతాలపై రాజీపడకుండా పార్టీ విస్తరణ కోసం పనిచేయవలసి ఉంటుంది. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 29 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతి నేత భుజస్కంధాలపై పార్టీ కీలక బాధ్యతలు మోపుతుంది. ఫలానా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నామా లేదా అని ఆలోచించి, అక్కడ ఎందుకు పాగా వేయలేకపోయామో..అక్కడ ఉన్న సమలేమిటో ఆకళింపు చేసుకుని అడుగు వేయడం బిజెపి అలవాటు చేసుకుంది. అయితే ఈ క్రమంలో ఎలాంటి రాజకీయ భేషజాలు లేకుండా ముందుకు సాగుతుంది. ప్రాంతీయ పార్టీలతో పొత్తు చేసుకుంటూనే..ఆయా పార్టీలను బలహీన పరిచే కార్యక్రమాలపై దృష్టి పెడుతుంది. అలాగే అవినీతి అక్రమాలపై ప్రధానంగా దృష్టి పెట్టి ప్రాంతీయ పార్టీల నేతలను ఇరుకున పెట్టే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తుంది. కాంగ్రెస్‌కు కంచుకోట అయిన అనేక రాష్ట్రాల్లో అలాగే అడుగుపెట్టి అక్కడ ఆ పార్టీకి నామరూపాలు లేకుండా చేస్తోంది. కాంగ్రెస్ విముక్త భారత్ ప్రయోగాన్ని బాగా అమలు చేస్తోంది. అందుకే అసెంబ్లీ, లోక్‌సభలోనూ బిజెపిని ఢీకొనేందుకు ఇతర పార్టీలు నానా వ్యూహాలు పన్నాల్సిన పరిస్థితి ఏర్పడింది. మారుతున్న కాలానికి అనుగుణంగా భారతీయ జనతాపార్టీ కూడా మారుతూ కొత్త పోకడలను సంతరించుకుంటూ వస్తోంది. కొత్త ప్రాంతాలకు విస్తరించేందుకు కృషిని వేగవంతం చేసింది. గతంలో బిజెపిని తేలికగా విస్మరించిన పార్టీలు ఇవాళ దానిని తక్కువ అంచనా వేయలేమని భయపడే పరిస్థితి వచ్చింది. అందుకు తగ్గట్లుగా కొత్త సామాజిక వర్గాలను చేర్చుకుని వారికి అవకాశాలు కల్పించడం ద్వారా బిజెపి పట్ల వారిలో విశ్వాసం పెంచి ముందుకు తీసుకుని వెళ్లే ప్రణాళికలను రచిస్తోంది. బిజెపిని ఒకప్పుడు ఉత్తరాది పార్టీ అని విమర్శించేవారు. ఇవాళ ఆ విమర్శలకు ఆస్కారం లేకుండా జాగ్రత్త పడుతున్నారు. మొత్తంగా బిజెపి లక్ష్యం దేశం మొత్తంగా అధికారాన్ని హస్తగతం చేసుకోవడమే. ఇందుకోసం పార్టీలో నిరంతరంగా ప్రయత్నాలు సాగుతూనే ఉంటాయి.

షేవింగ్ డబ్బుల కోసం దాడి

రూ.20 కోసం యువకుడి హత్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): దేశరాజధాని ఢిల్లీలో ఘోరమైన సంఘటన చోటుచేసుకుంది. రూ. 20 కోసం ఇద్దరు సోదరులు ఓ వ్యక్తిని కన్నకొడుకు ముందే కిరాతకంగా హత్య చేశారు. క్రైమ్ రేట్ ఎక్కువగా ఉండే బురారీ ప్రాంతంలో గత గురువారం ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రూపేష్ అనే వ్యక్తి షేవింగ్ కోసం స్థానికంగా ఉన్న సెలూన్‌కు వెళ్లాడు. షేవింగ్‌కు రూ. 50 అయితే రూ. 30 ఇచ్చి మిగతా రూ. 20 తరువాత ఇస్తానని చెప్పాడు. సెలూన్ యజమాని సంతోష్ దీనికి ఒప్పుకోక పోవడంతో వీరిద్దరి మధ్య ఘర్షణ మొదలైంది. ఇదే సమయంలో సంతోష్ సోదరుడు సరోజ్ కూడా అక్కడకు చేరుకుని రూపేష్‌పై దాడికి దిగాడు. తన తండ్రిని వదిలేయమని రూపేష్ కొడుకు ఎంత ప్రాధేయపడినా ఇద్దరు సోదరులు కనికరించలేదు. ప్లాస్టిక్ పైప్ తీసుకుని ఇద్దరు సోదరులు రూపేష్‌పై దాడి చేశారు. ఈ దాడిలో రూపేష్‌కు తీవ్రగాయాలు కావడంతో స్పృహ కోల్పోయాడు. దీంతో అతడిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే ఆసుపత్రికి తీసుకొచ్చే సమయంలోనే రూపేష్ మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా.. నిందితులిద్దరిపై పోలీసులు కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ధరణి పోర్టల్‌లో వ్యవసాయేతర ఆస్తుల నమోదు

దీర్ఘకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలతో కెటిఆర్ సమీక్ష

హైదరాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): పట్టణాల్లో పేరుకుపోయిన దీర్ఘకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. మున్సిపాలిటీల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలతో కేటీఆర్ సమావేశం అయ్యారు. ప్రజల ఆస్తులపై వారికి హక్కులు కల్పిస్తామని తెలిపారు. ధరణి పోర్టల్‌లో వ్యవసాయేతర ఆస్తుల నమోదులో ప్రజలు పాల్గొనేలా సమాయత్తం చేయాలని ఎమ్మెల్యేలకు కేటీఆర్ సూచించారు. తెలంగాణలో భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కారించాలనే సంకల్పంతో ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువచ్చిందని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని రెవెన్యూ సమస్యలపై సోమవారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించేలా.. ప్రజలకు వారి ఆస్తుల పట్ల హక్కులు కల్పించాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి ప్రజల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేయాలన్న ఆలోచన ఏమాత్రం లేదన్నారు. ఆస్తుల నమోదుకు సంబంధించి దళారులను నమ్మొద్దన్నారు. ఎవరికీ ఒక్క పైసా కూడా ఇవ్వొద్దని కేటీఆర్ సూచించారు. ఈ మొత్తం ప్రక్రియ పారదర్శకంగా,ఉచితంగా జరుగుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేవాదాయ, వక్ఫ్, పరిశ్రమలు తదితర భూముల్లో వివాదాల వల్ల యాజమాన్యపు హక్కు లేని భూముల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జీవో నంబర్ 58, 59 ద్వారా ప్రభుత్వ భూములు, ఎలాంటి వివాదాలు లేని స్థలాలను మాత్రమే రెగ్యులరైజ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు.మిగతా సమస్యలు పరిష్కారానికి కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సమీక్ష సమావేశానికి విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి , ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని శాసనసభ్యులు గాధారి కిశోర్ కుమార్, శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, రవీంద్ర నాయక్ ,చిరుమర్తి లింగయ్య, ఎన్.భాస్కర్ రావులతో పాటు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

చందానగర్‌లో అవంతి మద్దతుదారుల ధర్నా

హైదరాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): చందానగర్‌లో అవంతి తండ్రి లక్ష్మారెడ్డి ఇంటి దగ్గర ఉద్రిక్తత చోటుచేసుకుంది. తన భర్తను చంపినవారిని కఠినంగా శిక్షించాలంటూ అవంతి డిమాండ్ చేసింది. ఆమె పోరాటానికి భర్త స్నేహితులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. తన తండ్రి ఇంటికి వెళ్తానంటూ అవంతి, స్నేహితులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఎందుకు అడ్డుకుంటున్నారంటూ అవంతి.. పోలీసులతో వాగ్వాదానికి దిగింది. నిరసనగా రోడ్డుపైనే బైఠాయించి యువత ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగింది. అవంతి ఆందోళనకు సీపీఐ నారాయణ సంఘీభావం తెలిపారు.

కారుపైకి దూసుకెళ్లిన డిసిఎం

-నలుగురికి తీవ్ర గాయాలు

హైదరాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): నగరంలో ఓ డీసీఎం కారు బీభత్సం సృష్టించింది. కారుపైకి పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. ఈ సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సాగర్ హైవే ఇంజపూర్ వద్ద బ్రేకులు ఫెయిల్ కావడంతో దేవరకొండ వైపు వెళ్తున్నడీసీఎం, బీ ఎన్ రెడ్డి వైపు వెళ్తున్న కారు పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్నవలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను చికిత్స కోసం హాస్పిటల్‌కి తరలించారు.

గోవా డిజిపికి కరోనా పాజిటివ్

పనాజీ,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా మహమ్మారి విస్తృతి కొనసాగుతూనే ఉన్నది. రోజూ దాదాపు లక్ష వరకు కొత్త కేసులు నమోదవుతున్నాయి. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా భారీ సంఖ్యలో కరోనా మహమ్మారి బారిన పడుతున్నారు. తాజాగా గోవా డీజీపీ ముఖేశ్ కుమార్ మీనాకు కరోనా పాజిటివ్ వచ్చింది. దీంతో ఆయన వెంటనే గోవా రాష్ట్రం దొన పౌలా ఏరియాలోని మణిపాల్ ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నదని, చికిత్స కొనసాగుతున్నదని వైద్యులు తెలిపారు.

సామాజిక వర్గాల ఆధారంగా పార్టీలో పదవులు

ఇతర పార్టీల్లోంచి వచ్చిన వారికీ పెద్దపీట

బిజెపి కార్యవర్గ కూర్పులో నడ్డా పెద్దపీట

న్యూఢిల్లీ,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): బిజెపిలో ఇతర పార్టీలకు చెందిన వారు ఇమడలేరని, వారికి మంచి అవకాశాలు లభించవని విమర్శించేవారు. కానీ అలాంటిది ఉండబోదని నడ్డా నిరూపించారు. అలాగే సామాజిక వర్గాలకు సమతూకం కల్పించారు. ఆయా రాష్ట్రాల్లో ఆయా వర్గాలను దగ్గర చేసుకునే ప్రయత్నం బలంగా కనిపిస్తోంది. సమర్థత ఉంటే ఎవరినైనా పార్టీ స్వీకరిస్తుందని నిరూపించారు. నడ్డా టీమ్‌లో జాతీయస్థాయిలో ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా ఉన్నవారు అయిదారేళ్ల క్రితం ఇతర పార్టీల్లో ఉన్నవారే. కేరళలో సిపిఐ(ఎం) నుంచి అబ్దుల్లా కుట్టి, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ నుంచి ముకుల్‌రాయ్ బిజెపిలో చేరారు. వారు తాజాగా బిజెపిలో జాతీయస్థాయిలో ఉపాధ్యక్షులుగా పదవులు పొందారు. తెలుగు రాష్ట్రాల్లో పురంధేశ్వరి, డికె అరుణలు కూడా గతంలో కాంగ్రెస్‌లో ఉన్నవారే. వారికి కూడా ప్రాధాన్యత గల పదవులు దక్కాయి. ప్రధాన కార్యదర్శుల్లో కూడా పశ్చిమబెంగాల్‌కు చెందిన అనుపమ్ హజ్రా, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పురంధేశ్వరి, డికె అరుణలకు సముచిత స్థానం దక్కింది. జాతీయస్థాయిలో కాంగ్రెస్‌కు అధికార ప్రతినిధిగా ఉన్న కేరళకు చెందిన టామ్ వడక్కన్ బిజెపికి

జాతీయస్థాయిలో అధికార ప్రతినిధిగా ఉన్నారు. కేరళ, పశ్చిమ బెంగాల్‌తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో బిజెపి బలోపేతం అయి విజయపథంలో సాగడానికి పార్టీ ఎంత ప్రాధాన్యాన్నిస్తోందో దీన్ని బట్టి అర్థమవుతోంది. డీకే అరుణకు జాతీయ ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టడంపై కమలం నేతలు ఆసక్తికర విశ్లేషణ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆమెను దూరం చేసుకుంటే.. తాము ఉన్నత స్థాయిలో గౌరవించామని చెప్పుకొంటున్నారు. తద్వారా పార్టీలో కొత్తగా చేరే వారికి సముచిత గౌరవం దక్కుతుందని విస్పష్ట సంకేతం ఇచ్చినట్లయిందని చెబుతున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు బీజేపీలో నరైన ప్రాతినిధ్యం ఉండదని గతంలో ప్రచారం జరిగింది. నాగం జనార్దన్‌రెడ్డి,దిలీప్ కుమార్ వంటి వారు పార్టీకి దూరం కావడానికి ఇదే కారణమన్న అపవాదు ఉంది. తమిళనాడుకు చెందిన జయశంకర్, నిర్మలా సీతారామన్ కేంద్ర మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆ రాష్ట్రంలో ఒక దళితుడు పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో బలమైన సామాజికవర్గానికి చెందిన సోము వీర్రాజును రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా నియమించగా, మరో బలమైన సామాజికవర్గానికి చెందిన పురంధేశ్వరికి జాతీయస్థాయిలో అత్యంత కీలకమైన పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి కట్టబెట్టారు. అదే తెలంగాణలో వెనుకబడినవర్గాలకు చెందిన బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష పదవి వరిస్తే బలమైన సామాజికవర్గాలకు చెందిన డికె అరుణకు జాతీయస్థాయిలో పార్టీ ఉపాధ్యక్ష పదవి, కిషన్‌రెడ్డికి కేంద్ర మంత్రి పదవి లభించాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వెనుకబడినవర్గాలకు కీలక ప్రాధాన్యం దక్కిందనడానికి నిదర్శనం- లక్ష్మణ్‌కు జాతీయస్థాయిలో బీసీ మోర్చా అధ్యక్ష పదవి రావడం, అదే వర్గానికి చెందిన సత్యకుమాంకు పార్టీ జాతీయ కార్యదర్శి పదవిని కట్టబెట్టారు. అదే విధంగా ఈశాన్య ప్రాంతాలకు చెందిన ఇద్దరికి ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులు దక్కాయి. ఈ కారణంగానే త్రిపుర, అస్సాంలో బిజెపి కేతనం ఎగుర వేయడమే కాదు, మొత్తం ఈశాన్యమంతా బిజెపి వేపు చూసేలా కార్యక్రమాలను అమలు చేస్తోంది.ఈశాన్య రాష్ట్రాల్లో గతంలో ఎప్పుడూ జరగనంతగా అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయి. అక్కడ పరిస్థితులు మారాయి. రోడ్డు,రైలు మార్గాల విస్తరణ సాగుతోంది. డ్యామ్‌లు నిర్మిస్తున్నారు.

టైగర్ జోన్‌తో తరలిపోనున్న రెండు గ్రామాలు

పునరావాసంపై స్పష్టత లేక ప్రజల్లో ఆందోళన

ఆదిలాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): పులుల సంరక్షణ కోసం పలు గ్రామాలను పునరావాసం కింద మరోచోటకు తరలిస్తామని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. అధికారులు సమావేశాలు నిర్వహిస్తూ వెళుతున్నారు తప్ప పునరావాసం కల్పించడం లేదు. ప్రస్తుతం ఉన్న చోటును పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. . ప్రభుత్వం పునరావాసం కల్పిస్తే ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. పులి భయం ఓ వైపు వెన్నాడుతుంటే..గ్రామాలను పునరావాసం కింద ఎప్పుడు తరలిస్తారో తెలియక అయోమయంలో పడ్డారు. దీనిపై అధికారులు స్పష్టతనివ్వాలని కోరుతున్నారు. టైగర్‌జోన్ పరిధిలోని రాంపూర్, మైసంపేట్ గ్రామాలను తరలించేందుకు గతంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కేంద్రం నిధులు విడుదలైనా.. రాష్ట్రానికి సంబంధించిన నిధులు విడుదలలో జాప్యం జరుగుతోంది. పునరవాసానికి రాష్ట్రం నిధులు విడుదలవగానే పనులు ప్రారంభిస్తామని నిర్మల్ డిఎఫ్‌వో సుతన్ అన్నారు. అయితే తరలింపులో జాప్యం చేస్తే అడవులను నరికి పొడు వ్యవసాయం చేసుకుంటామని కొందరు హెచ్చరిస్తున్నారు. మా కష్టాలు ఎవరికి కనిపించడం లేదు. త్వరగా పనులు పూర్తి చేసి.. పునరావానం కల్పించాలని కోరుతున్నారు. పులి మనుగడ కోసం కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కోర్ ఏరియాలోని పలు గ్రామాలను తరలించాలని అటవీశాఖ నిర్ణయించింది. మొదటి విడతలో నిర్మల్ జిల్లా కడెం మండలం ఉడుంపూర్ పంచాయతీ పరిధిలోని వైసంపేట్, రాంపూర్ గ్రామాలను పునరావాసం కింద తరలించనున్నారు. అటవీ సంరక్షణకు గ్రామస్తులు సైతం స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. కాని సంబంధిత శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఏళ్లు గడుస్తున్నా.. ఇప్పటికీ పునరావాసం ఏర్పాటు పనులు పారంభించలేదు. ప్రస్తుతం ఉన్న చోట కనీస సౌకర్యాల్లేవని.. తమను పునరావాసానికి ఎప్పుడూ తరలిస్తారని రాంపూర్, మైసంపేట్ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాంపూర్, మైసంపేట్ గ్రామాల ప్రజలకు ఇదే మండలంలోని కొత్త మద్దిపడగ సమీపంలో విద్య, వైద్యం, విద్యుత్, తదితర సౌకర్యాలతో డబుల్‌బెడ్‌రూం ఇళ్లను కట్టించనున్నారు. మరోవైపు మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ పంచాయతీ పరిధిలోని పెత్తర్పు సమీపంలో లబ్దిదారులకు వ్యవసాయ భూమిని కేటాయించనున్నారు. గతేడాది జులై 12న ఆయా శాఖల అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించి పునరావాసానికి అనువైనదిగా తేల్చారు. పునరావాసం కోసం ఎదురు చూస్తున్నామని.. మరోవైపు ప్రస్తుతం ఉన్న చోట కనీస సౌకర్యాల్లేక ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గోడును నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.రాంపూర్ గ్రామంలో సోలార్ సిస్టం పని చేయక గ్రామస్తులు అంధకారంలో ఉంటున్నారు. ప్రస్తుతం వీరు ఉంటున్న గ్రామాల్లో ఉపాధి అవకాశాల్లేవు. కొందరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లగా.. మరికొందరు గ్రామంలోనే కుటుంబపోషణకు తడకలు అల్లుతారు. వ్యవసాయ భూములున్నా.. సాగునీటికి ఇబ్బందులు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామానికి కనీసం రోడ్డు సౌకర్యం లేనందున ఏళ్లుగా ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో పునరావాసం కింద వెళ్లేందుకు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు.

సరిహద్దు జిల్లాల్లో మరోమారు అలజడి

పోలీసుల కూంబింగ్‌తో ప్రజల్లో ఆందోళన

భాస్కర్ లక్ష్యంగా పోలీసుల గాలింపు ముమ్మరం

వరంగల్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): మావోయిస్టుల కోసం పోలీసులు మరోమారు జల్లెడ పడుతుండడంతో అటవీ ప్రాంత ప్రజల్లో మరోమారు అలజడి రేగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు, ఖమ్మం, ఆదిలాబాద్‌ను ఆనుకుని ఉన్న అడవుల్లో గాలింపు ముమ్మరం చేశారు. ఇటీవలి కాలంలో పోలీసులు వరుస ఎన్‌కౌంటర్లు ఆందోళన కలిగిస్తుంటే గాలింపు చర్యలు మరింత భయానికి గురి చేస్తున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయం గిరిజనుల్లో నెలకొంది. మంచిర్యాల ఇన్‌చార్జి ఏసీపీ నరేందర్ ప్రాణహిత తీరాన్ని డ్రోన్ కెమెరాతో పరిశీలించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇతర జిల్లాల అధికారులు సైతం ప్రాణహిత పరీవాహక ప్రాంతంలో కూంబింగ్ ముమ్మరం చేశారు. చుట్టుపక్కల పోలీస్ స్టేషన్‌లకు చెందిన పోలీసులు సైతం నిఘా పెంచారు. ఆసిఫాబాద్ జిల్లాలోని కదంబా అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోల కీలక నేత భాస్కర్ అలియాస్ అదేళ్లు తప్పించుకున్నాడని భావిస్తున్న పోలీసులు అతని కోసం గాలింపు ముమ్మరం చేశారు. ప్రాణహిత తీరం వెంట తలదాచుకొనే అవకాశం ఉండడంతో ఆ ప్రాంతంలో ప్రత్యేక బలగాలు గస్తీ తిరుగుతున్నాయి. డ్రోన్ కెమెరాల సహాయంతో అనువణువునా గాలిస్తున్నాయి. మావోయిస్టు కీలక నేత భాస్కర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో తలదాచు కోవడానికి వస్తున్నాడనే పక్కా సమాచారం పోలీసులకు అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు రహస్యంగా అతని రాకపై విచారణ జరిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ సత్యనారాయణ ఆదేశాలతో పోలీసులు మూడు రోజులపాటు పలువురు వ్యక్తులపై నిఘా ఉంచి, వారి కదలికలను గమనించారు. భాస్కర్‌తో పరిచయాలు ఉన్నాయన్న కోణంలో పలువ్యక్తుల ఇళ్లల్లోనూ నిఘా పెట్టారు. వారి ఇళ్లకు ఎవరెవరు వస్తున్నారు, ఎవరిని కలుస్తున్నారు అనే కోణంలో రహస్యంగా విచారణ జరిపినట్లు తెలుస్తోంది. ప్రత్యేకించి ఇద్దరు వ్యక్తులకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించినట్లు సమాచారం. భాస్కర్ వస్తున్నాడన్న సమాచారం అందుకున్న ఆ వ్యక్తులు అతనికి ఆశ్రయం కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. అయితే భాస్కర్ కదలికలపై తాము దృష్టిసారించినట్లు పసిగట్టిన అతను చివరి నిమిషంలో తన ప్రణాళికను మార్చుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. జిల్లా కేంద్రంలో భాస్కర్ కోసం పోలీసులు రహస్య విచారణ జరిపారన్న విషయం తెలియగానే ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురి అయ్యారు. భాస్కర్‌తో ఎవరికి పరిచయాలు ఉన్నాయి అనే విషయంలో స్థానికంగా చర్చ జరుగుతోంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. భాస్కర్ కోసం పట్టణంలోని పోలీసులు విచారణ జరపుతున్నారన్న సమాచారంతో ఇంతకాలం ప్రశాంతంగా ఉన్న ప్రజల్లో తీవ్ర అలజడి ప్రారంభమైంది. దశాబ్దాలుగా ఇక్కడ పెద్దగా చెప్పుకోదగ్గ సంఘటనలేవీ జరుగక పోవడం, ఏకంగా భాస్కర్ కోసం పోలీసులు నిఘా పెట్టారనే ప్రచారంతో ఒక్కసారిగా ఉలికిపాటుకు గురయ్యారు. మావోయిస్టు అగ్రనేత భాస్కర్ కోసం గాలింపు ముమ్మరమైంది. ప్రాణహిత సరిహద్దుల్లో శనివారం కూడా ప్రత్యేక బలగాలు పెద్ద ఎత్తున డ్రోన్ కెమెరాల సహాయంతో గాలింపు చేపట్టారు. తెలంగాణ, మహారాష్ట్ర అటవీ ప్రాంతంతోపాటు, సరిహద్దులోని ప్రాణహిత పరీవాహక ప్రాంత గ్రామాల్లో నిఘా విభాగం ఎస్పి సాగర్ నేతృత్వంలో పోలీసులు జల్లెడ పట్టారు. కొత్తవాళ్లు వస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఇకపోతే మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా భద్రాద్రి జిల్లా పాల్వంచ డీఎస్పీ కేఆర్‌కే. ప్రసాదరావు నేతృత్వంలో పోలీసు బలగాలు గత మూడు రోజులుగా మండల పరిధిలోని ఉల్వనూరు, బంజర

కరెంట్ మీటర్లతో రైతులకు నష్టం

-బిజెపి తీరుపై మంత్రి హరీష్ మండిపాటు

సిద్దిపేట,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): బీజేపీ ప్రభుత్వం బావుల దగ్గర మీటర్లు పెట్టి రైతుల నుంచి కరెంటు బిల్లు వసూలు చేయాలంటోందని, ఇది సబబేనా అని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. సీఎం కేసీఆర్ మాత్రం తెలంగాణ రైతాంగానికి ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్, మనెమ్మ గడ్డ, లచ్చపేటలో మంత్రి హరీశ్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనుల, ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రైతుల ఉసురు పోసుకునే ప్రభుత్వం కేంద్రానిదైతే.. రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం తెలంగాణది అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రైతుబంధు సాయం రైతులకు అందుతుందా అని సూటిగా ప్రశ్నించారు. మీటర్లు పెట్టాలన్న బీజేపీకి తెలంగాణలో ఏం పని ప్రశ్నించారు. రైతులకు బీజేపీ ఏం సాయం చేసిందని..మళ్లీ గ్రామాలకు ఆ పార్టీ నేతలు ఎందుకు వస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. మల్లాయపల్లి మారెమ్మ గడ్డలో రూ.20 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, రూ.20 లక్షలతో డైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేసుకున్నాం. దశల వారీగా మోరీల నిర్మాణాలు చేయిస్తానని భరోసా ఇచ్చారు. లచ్చపేటకు రెండు రోజుల్లో రూ.2కోట్లు మంజూరు చేస్తాని తెలిపారు. లచ్చపేటలో మహిళా భవనం, వార్డు ఆఫీసు, వైకుంఠ ధామం, జిమ్, ఇతర కుల సంఘ భవనాలకు కావాల్సిన నిధులు త్వరలోనే మంజూరు చేస్తానని మంత్రి వెల్లడించారు.

ప్రపంచంలో పదిలక్షలకు చేరువలో కరోనా మరణాలు

-అమెరికాకు చెందిన జాన్స్ హాప్కిన్స్ వెబ్‌సైట్ వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్19 మరణాల సంఖ్య పది లక్షలకు చేరువవుతున్నది. కరోనా వైరస్ సంక్రమణ మొదలైన క్షణం నుంచి అమెరికాకు చెందిన జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ కోవిడ్ మృతుల డేటాను సంక్షిప్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే జాన్స్ హాప్కిన్స్ వెబ్‌సైట్ ప్రకారం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 9 లక్షల 98 వేల 145 మంది మరణించారు. మరికొన్ని గంటల్లో ఈ సంఖ్య పది లక్షల మైలురాయిని దాటే అవకాశాలు ఉన్నాయి. 10 నెలల క్రితం తొలిసారి కరోనా వైరస్ కేసులు నమోదు అయ్యాయి. చైనాలోని వుహాన్ నగరంలో మొదటిసారి ఆ వైరస్ ఛాయలను గుర్తించారు. ఆ తర్వాత ఆ వైరస్ మహమ్మారిలా మారి ప్రపంచ దేశాలకు విస్తరించింది. కరోనా మృతుల సంఖ్యను జాన్స్ హాప్కిన్స్ వర్సిటీ కేవలం అంచనా మాత్రం వేస్తున్నది. వివిధ దేశాలు మృతులకు సంబంధించిన అంశాన్ని విభిన్నంగా రిపోర్ట్ చేస్తున్నాయి. కొన్ని దేశాల్లో మరణాల లెక్కింపు జరగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా వైరస్ టెస్టింగ్ పెరిగింది. కానీ మృతుల అంశంలో కొంత అస్పష్టత నెలకొన్నది. అమెరికాలో 204,762 మంది, బ్రెజిల్‌లో 141,741 మంది, ఇండియాలో 95,542 మంది మరణించినట్లు జాన్స్ హాప్కిన్స్ తన వెబ్ పేజీలో చూపిస్తున్నది. ఇక వైరస్ సంక్రమించిన వాటిల్లో.. అమెరికాలో 7,116,456 మందికి, ఇండియాలో 6,074,702 మందికి, బ్రెజిల్‌లో 4,732,309 మందికి వైరస్ సోకినట్లు వర్సిటీ తన డేటాబేస్‌లో పేర్కొన్నది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ సోకిన వారిలో 7,116,456 మంది ఉన్నారు.

కాళేశ్వరం పాలకమండలి ఛైర్మన్‌గా రాంనారాయణ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా గంట రాంనారాయణగౌడ్‌ను ఆలయ ధర్మకర్తలు సోమవారం ఏకగ్రీవంగా ఎనున్నకున్నారు. గత చైర్మన్ బొమ్మర వెంకటేశం అనారోగ్యంతో మృతి చెందగా దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మరో చైర్మన్‌ను ఎన్నుకున్నారు. ఆలయ అభిషేక మండపం ఆవరణంలో ఈవో మారుతి అధ్వర్యంలో ధర్మకర్తల కమిటీ సమావేశమై రాంనాయణను చైర్మన్‌గా ఎన్నుకోగా అర్చకులు స్వామి వారి శేష వస్త్రలతో సన్మానించి స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఆలయ ధర్మకర్తలకు సన్మానం చేశారు. అనంతరం చైర్మన్ రాంనారాయణగౌడ్ మాట్లాడుతూ ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాననన్నారు. కాగా వచ్చేనెల 23న కమిటీ కాల పరిమితి ముగియనుంది. కార్యక్రమంలో ధర్మకర్తలు ఓగేశ్, సంజీవరెడ్డి, శ్రీహరి, సత్యనారాయణ, కృష్ణణ్ణారెడ్డి, రాంసింగ్, దేదేందర్‌రెడ్డి, రమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భవాని, ఎంపీటీసీ మమత, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత పాల్గొన్నారు.

గాయపడ్డ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్‌కు మంత్రి పరామర్శ

నిర్మల్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్‌ను మంగళవారం ఉదయం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. ప్రియదర్శిని నగర్ లోని చైర్మన్ ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. సోమవారం రాత్రి గాంధీ చౌక్‌లో రోడ్డు వెడల్పు పనులను పరిశీలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ పై నుంచి కిందపడి ఈశ్వర్ గాయపడ్డారు. మంగళవారం ఉదయం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆయనను కలుసుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి వెంట ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ డీసీసీబీ చైర్మన్ రాం కిషన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

కంప్యూటర్ల కొనుగోలులో రూ.25కోట్ల అక్రమాలు : కుంభం

నల్లగొండ,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ):సహకార బ్యాంకుల పరిధిలో కంప్యూటరైజేషన్ కోసం కేటాయించిన నిధుల్లో రూ.25కోట్ల మేర అక్రమాలు జరిగాయని డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివా?సరెడ్డి ఆరోపించారు. కంప్యూటర్ల కొనుగోలుకు రూ.5కోట్లకు మించి వ్యయం కాదని, అయితే టెస్కాబ్ మాత్రం ఎలాంటి టెండర్లు పిలవకుండా అక్రమాలకు పాల్పడిందని అన్నారు. దీనిపై ఈనెల 30న హైకోర్టులో పిల్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

రైతుల ఇంటికే పట్టాదారు పాస్‌పుస్తకాలు

కొత్త రెవెన్యూ చట్టంతో రైతలకు భరోసా

-ఎమ్మెల్యే శంకర్ నాయక్ వెల్లడి

మహబూబాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): నియోజకవర్గంలో భూమిని సాగు చేసుకుంటున్న అర్హులైన ప్రతి రైతు ఇంటికే పట్టాదారు పుస్తకాలు అందజేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు. కొత్త రెవెన్యూ చట్టం రాకతో ఇక రైతులకు ఇబ్బంది లేకుండా భూముల వివరాలు ధరణజలో నమోదు అవుతాయన్నారు.

అలాగే గ్రామాల్లో పంచాయితీలు లేకుండా పరిష్కారం దక్కుతుందన్నారు. మంగళవారం హరిహర గార్డెన్‌లో కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 1682 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ప్రభుత్వాలు రైతుల వద్ద రకం పేరిట డబ్బులు వసూళ్లు చేసేవారు. కానీ, సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడికి ఎకరాకు 10వేలు ఇస్తూ రైతు పక్షపాతిగా నిలుస్తుందన్నారు. కొన్ని పార్టీలు ప్రజలను, రైతులను కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఇంటికి ఇంటికి తాగు నీరు ,ప్రతి ఎకరాకు సాగు నీరు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఒలం చంద్ర మోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, ప్రభాకర్, సర్పంచ్ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు మాదరాపు సత్యనారాయణ రావు, నజ్జు, నవీన్ రెడ్డి, దీకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కెసిఆర్ పెద్దపీట: ఎమ్మెల్యే

ఆసిఫాబాద్, సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న రైతు వేదిక భవన నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమం కోసమే సీఎం కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. రైతుల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు బాధ్యతను పీఏసీఎల్‌కు అప్పగించారన్నారు.

ఆర్టీసీ మజ్దూర్ యూనియన్‌లో చీలిక

పదవి నుంచి తప్పుకోవాలని అశ్వత్థామరెడ్డికి హెచ్చరిక
ప్రభుత్వంతో సఖ్యతతోనే ఆర్టీసీకి మనుగడ అని వెల్లడి
బిజెపిలో ఎమ్మెల్సీ కోసం యూనియన్ తాకట్టు
అశ్వత్థామ రెడ్డిపై థామస్‌రెడ్డి తిరుగుబాటు

హైదరాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్‌లో లుకలుకలు బయటపడ్డాయి. చీలికకు రంగం సిద్ధమయ్యింది. ప్రధాన కార్యదర్శిగా అశ్వత్థామరెడ్డిని కొనసాగించడం పట్ల థామస్ రెడ్డి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మిక సంఘంలో ఏకపక్షంగా తీర్మానాలు చేయడం సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అశ్వత్థామరెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న థామస్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం మీడియా సమావేశం ఏర్పాటు చేసి, తన భవిష్యత్ కార్యాచరణ గురించి ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. కాగా అశ్వత్థామరెడ్డి టీఎంయూ నుంచి తప్పుకుంటున్నారని, ఆయన స్థానంలో మరొకరు బాధ్యతలు చేపడుతున్నారంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సంఘం రాష్ట్ర కార్యవర్గం ఆదివారం భేటీ అయింది. రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో అశ్వత్థామరెడ్డినే ప్రధాన కార్యదర్శిగా కొనసాగిస్తూ తీర్మానం చేశారు. అయితే ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న థామస్‌రెడ్డి సహా ఆయన మద్దతుదారులు ఈ భేటీకి గైర్హాజరయ్యారు. ఇక ఆర్టీసీలో కార్మిక సంఘాలపై అనధికార నిషేధం విధించి కార్యకలాపాలు లేకుండా చేయటాన్ని ఆసరాగా చేసుకుని అధికారులు కార్మికులను తీవ్రంగా వేధిస్తున్నారని, వెంటనే కార్మిక సంఘాలను మళ్లీ అధికారికంగా కార్యకలాపాలు చేపట్టేందుకు వీలు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరుతూ ఈ భేటీలో మరో తీర్మానాన్ని ఆమోదించారు. ప్రస్తుతం ఆర్టీసీలో కార్మిక సంఘాల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిన తరుణంలో, అశ్వత్థామరెడ్డి తప్పుకుంటున్నారంటూ అసత్య ప్రచారం చేసి లబ్ది పొందొద్దని సమావేశంలో నేతలు అదే సంఘంలోని మరికొందరు నేతలకు సూచించారు. దీంతో తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘం టీఎంయూ రెండుగా చీలిపోయింది. తెలంగాణ మజ్దూర్ యూనియన్(టీఎంయూ) జనరల్ సెక్రటరీ అశ్వత్థామరెడ్డి నైతికంగా తన పదవికి రాజీనామా చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్ రెడ్డి డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘంగానే టీఎంయూ కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. బీజేపీలో ఎమ్మెల్సీ సీటు పొందేందుకు అశ్వత్థామ రెడ్డి టీఎంయూ కార్మికులను ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. జితేందర్ రెడ్డిని టీఎంయూ అధ్యక్షుడిగా చేసి.. తనకు జనరల్ సెక్రటరీ పదవి ఇస్తానని, ఆ తర్వాత బీజేపీలోకి వెళ్దామని అశ్వత్థామరెడ్డి చెప్పినట్లు థామస్ రెడ్డి వెల్లడించారు. హబ్సిగూడలోని టీఎంయూ కార్యాలయంలో ఆ యూనియన్ నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం థామస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మిగతా యూనియన్లు అన్నీ కార్మికుల సమస్యల గురించి ప్రజాస్వామ్యం పంథాలో ముందుకెళ్తుంటే.. సమ్మె తర్వాత అశ్వత్థామరెడ్డి ముఖం చాటేశాడని అన్నారు. . తెలంగాణ మజ్దూర్ యూనియన్ మాత్రం కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో అశ్వత్థామరెడ్డి ఫెయిల్ అయ్యారు. టీఎంయూలో ఉన్న కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. యూనియన్లు పక్కన పెట్టి వెల్ఫేర్ కమిటీలు వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయంలో కార్మికులకు మద్దతివ్వడంలో అగ్ర నాయకత్వం ఫెయిల్ అయింది. సమ్మెలో చనిపోయిన కుటుంబాలను అశ్వత్థామరెడ్డి పరామర్శించలేదు.

ఆర్టీసీ కార్మికుల్లో చాలా మందికి కరోనా వస్తే కూడా వారిని పట్టించుకున్న పాపాన పోలేదు. కార్మికులను పట్టించుకోకుండా రోడ్డుపై వదిలేశారు. ట్రాన్స్‌ఫర్ల గురించి కూడా ఆయన మాట్లాడటం లేదు. టీఎంయూ జనరల్ సెక్రటరీగా కొనసాగుతానని కొందరితో, కొనసాగనని మరికొందరితో చెప్పారు. జనరల్ సెక్రటరీ పదవి నుంచి పక్కకు తప్పుకుంటానని సమ్మెకు ముందు చెప్పారు. అయినప్పటికీ తామంతా మద్దతుగా ఉండి.. అశ్వత్థామరెడ్డినే జనరల్ సెక్రటరీగా కొనసాగమని చెప్పామన్నారు. ఇప్పటికైనా అశ్వత్థామరెడ్డి అర్థం చేసుకుని జనరల్ సెక్రటరీ పదవికి నైతికంగా రాజీనామా చేయాలని థామస్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీలో ఎమ్మెల్సీ సీటు వచ్చే వరకు యూనియన్ లో కొనసాగి.. ఆ తర్వాత బయటకు వెళ్లిపోవాలని అనుకుంటున్నారు. అప్పటి వరకు కార్మికులు ఏం కావాలని ప్రశ్నించారు. బీజేపీలోకి వెళ్లిపోదామని చెప్పాడు. జితేందర్ రెడ్డిని ప్రెసిడెంట్ చేద్దామని చెప్పారు. బీజేపీలోకి రావాల్సిన పరిస్థితి నాకు లేదు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ టీఆర్ఎస్ పార్టీకి అనుబంధ సంఘంగానే కొనసాగతుందని చెప్పానని అన్నారు. ప్రభుత్వ అండతోనే ఆర్టీసీ కాపాడబడుతుంది. ఆర్టీసీ కాపాడబడితేనే.. కార్మికులకు లాభం చేకూరుతుందన్నారు. ఆర్టీసీని రక్షించేది ప్రభుత్వం మాత్రమే. ప్రభుత్వం ద్వారానే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించుకోవాలని థామస్ రెడ్డి స్పష్టం చేశారు.

రైతులకు అండగా నూతన రెవెన్యూ చట్టం

ధరణితో గ్రామస్థాయిలో సమస్యలు ఉండవు
భారీ ట్రాక్టర్ ర్యాలీ చేపట్టిన ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్29 (ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన నూతన రెవెన్యూ చట్టం రైతులకు రక్షణగా నిలువనుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గ్రామస్తాయిలో ఇక భూ సమస్యలకు చెక్ పడనుందన్నారు. రైతుల వివరాలు ధరణిలో నమోదు అవుతాయని, అందుకు అనుగుణంగా పాస్ పుస్తకాలు కూడా ఇస్తారని అన్నారు. నూతన రెవెన్యూ చట్టం అమలులోకి రావడంతో సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతగా జిల్లా కేంద్రంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. భువనగిరి నియోజకవర్గం లోని వివిధ మండలాల నుంచి వచ్చిన ట్రాక్టర్ ర్యాలీని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ప్రారంభించారు. ర్యాలీ రాయగిరి నుంచి ప్రారంభమై భువనగిరి పాత బస్టాండ్ మీదుగా ప్రధాన రహదారిలో వినాయక చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..భూముల సమస్యలకు పరిష్కారం కోసమే నూతన రెవెన్యూ చట్టాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారని తెలిపారు. అవినీతి, అక్రమాలకు, కబ్జాలకు ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా ఈ చట్టం ఉంటుందన్నారు. ఇదిలావుంటే కేంద్రం బావులకు మీటర్లు బిగించాలన్న నిర్ణయంపై ఎమ్మెల్యే మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం బావుల దగ్గర మీటర్లు పెట్టి రైతుల నుంచి కరెంటు బిల్లు వసూలు చేయాలంటోందన్నారు. సీఎం కేసీఆర్ మాత్రం తెలంగాణ రైతాంగానికి ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారని అన్నారు. రైతుల ఉసురు పోసుకునే ప్రభుత్వం కేంద్రానిదైతే.. రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం తెలంగాణది అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రైతుబంధు సాయం రైతులకు అందుతుందా అని సూటిగా ప్రశ్నించారు. మీటర్లు పెట్టాలన్న బీజేపీకి తెలంగాణలో ఏం పని అని ప్రశ్నించారు. రైతులకు బీజేపీ ఏం సాయం చేసిందని..మళ్లీ గ్రామాలకు ఆ పార్టీ నేతలు ఎందుకు వస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. ఇకపోతే అక్టోబర్ 1వ తేదీన నుంచి ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ గా నమోదు చేసుకోవాలని పైళ్ల సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ విషయంలో మంత్రి కేటీఆర్ ఓటరు నమోదు విషయమై దిశా నిర్దేశంచేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 2017 కంటే ముందు డిగ్రీ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్స్ జాబితా తయారు చేసుకొని వారందరినీ ఓటరుగా నమోదు చేయించాలని అన్నారు. ఓటు నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో వారి ఓటు హక్కు వినియోగించుకునేలా వారిని చైతన్యం చేయాల్సిన బాధ్యత పార్టీ ఇంచార్జ్‌ల మీద ఉందన్నారు. టీఆర్ఎస్‌కు రాష్ట్ర వ్యాప్తంగా బలమైన క్యాడర్ ఉన్నందున ప్రతి కార్యకర్త ఒక వంద మంది గ్రాడ్యుయేట్స్‌ని ఎన్‌రోల్ చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి అభివృద్ధి పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని పేర్కొన్నారు. వీటి ప్రాముఖ్యత, ఉపయోగాలను గ్రాడ్యుయేట్స్ కి వివరించాలన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్‌లో ఆస్తుల ఆన్‌లైన్ నమోదు

అప్పుడే కసరత్తు మొదలు పెట్టిన అధికారులు
ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేసే యత్నాలు
మంత్రి కెటిఆర్ ఆదేశాలతో రంగంలోకి అధికారులు

హైదరాబాద్,సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): గ్రేటర్‌లోని పౌరుల ఆస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే దిశగా జీహెచ్ఎంసీలో కసరత్తు మొదలైంది. వచ్చే దసరాకి ధరణి పోర్టల్ అందుబాటులోకి తీసుకురావాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల నేపథ్యంలో ఆ లోపే ఆస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆ దిశగా సర్వే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రెవెన్యూ విభాగంలోని మీ సేవా డైరెక్టర్ అదగదంతో గ్రేటర్‌లోని బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ల వివరాలు అందజేశామని జీహెచ్ఎంసీ అధికారొకరు తెలిపారు. నగరంలోని ఆస్తులకు సంబంధించి బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లకు అవగాహన ఉంది. ఈ నేపథ్యంలో సర్వేలో వారి సేవలు వినియోగించుకోవాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఏ వివరాలు సేకరించాలి..? ఏవి తప్పనిసరి అనే అప్షన్లతో యాప్‌ను రూపొంది స్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ట్రయల్ దశలో ఉన్న యాప్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన అనంతరం నగరంలో ఆస్తుల వివరాల సేకరణ పక్రియ ప్రారంభం కానుంది. ఇల్లు, ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్లలోని ప్లాట్ల వివరాలు సర్వేలో భాగంగా సేకరించనున్నారు. ప్రతి ఆస్తికి సంబంధించి పన్ను వివరాలతోపాటు నల్లా బిల్లు, యజమాని ఆధార్‌కార్డు నెంబర్ తదితర వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేస్తారు. జీహెచ్ఎంసీ సిబ్బందికి యాప్‌నకు సంబంధించిన పాస్‌వర్డ్ ఇస్తారని, దాని ఆధారంగా వివరాల నమోదు ఉంటుందని సంస్థ వర్గాలు చెబుతున్నాయి. ఈ అంశంపై ఉన్నత స్థాయి సమావేశం ఉందని, ఆ తరువాత సర్వే ఎప్పటి నుంచి మొదలవుతుందనే దానిపై స్పష్టత వస్తుందని ఓ అధికారి పేర్కొన్నారు. ఒకటి,రెండు రోజు ల్లో సర్వేకు సంబంధించి సర్క్యులర్ విడుదల చేసే అవకాశముందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మేయర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని మున్సిపల్ ఛైర్మన్లు, కార్పొరేటర్లతో రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లోని రెవెన్యూ సంబంధిత సమస్యలపై కేటీఆర్ చర్చించారు. దీర్ఘకాలిక పెండింగ్‌లో ఉన్న ఇళ్ల క్రమబద్ధీకరణ, ఇతర అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేయనున్నారు.

పట్టణాల్లో ఆస్తులకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న టైటిల్ హక్కు సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపనున్నదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఏండ్లుగా నివాసముంటూ ప్రభుత్వానికి బిల్లులు చెల్లిస్తున్న పట్టణ పేదలకు ఆయా స్థలాలపై టైటిల్ హక్కులు కల్పిస్తామని తెలిపారు. గ్రామాల కంటే పట్టణాల్లో ప్రజలకు తమ ఆస్తులకు సంబంధించి టైటిల్ సమస్యలను అధికంగా ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివాసముంటున్నవారికి ఇప్పటికే 58, 59 జీవోల ద్వారా పెద్దఎత్తున ఉపశమనం కలిగించామని.. అయినప్పటికీ కొన్ని కారణాలతో పరిష్కారంకాని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మున్సిపాలిటీల్లోని పేదల కోసం ప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయిలో, శాశ్వత పరిష్కారం చూపుతుందని చెప్పారు. ఆస్తులను 15 రోజుల్లో ధరణి వెబ్‌సైట్‌లో నమోదుచేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వివరించారు. దసరా నుంచి ధరణి వెబ్‌పోర్టల్ ప్రారంభమవుతుందని చెప్పారు.

తెలంగాణ పోరాటంలో ముందున్నది బడుగు వర్గాలే

వారే ఇప్పుడు అణచివేతకు గురవుతున్నారు
ప్రైవేట్ వర్సిటీల బిల్లు ఉపసంహరించాలి: మందకృష్ణ

హైదరాబాద్,సెప్టెంబర్2 9(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర అవతరణకు నూటికి 99శాతం బడుగుల, బలహీన వర్గాల విద్యార్థుల పోరాటాలు, త్యాగాలే కారణమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఏ ఒక్క వెలమ విద్యార్థి కానీ యువకుడు కానీ ప్రాణత్యాగం చేయదన్నారు. రాష్ట్రం కోసం త్యాగం చేసినవారిలో ఉన్నవర్గాలు లేరనడానికి ఇదే సాక్ష్యమని మంద కృష్ణ పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో కేంద్రప్రభుత్వం తెచ్చిన విద్యుత్ బిల్లును రాక్షసచట్టంతో, వ్యవసాయ బిల్లును తేనె పూసిన కత్తితో సీఎం కేసీఆర్ పోల్చారని అన్నారు. అయితే కెసిఆర్ అసెంబ్లీలో తెచ్చిన యూనివర్సిటీల చట్టం అతిభయంకరమైనదని అన్నారు. ఇది విషం పూసిన కత్తితో సమానమని మందకృష్ణ విమర్శించారు. కేంద్ర బిల్లులను ఉపసంహరించుకోవాలంటున్న కేసీఆర్ అగ్రవర్ణాలు, పెట్టుబడిదారుల కోసం పెట్టిన బిల్లును ముందుగా ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ బిల్లునకు వ్యతిరేకంగా తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులను మేల్కొల్తుతామని స్పష్టం చేశారు. అన్నిగ్రామాలకు చేరేలా వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ పాదయాత్రలకు శ్రీకారం చుట్టామన్నారు. వచ్చేనెల 16నుంచి 20వరకు గ్రామస్థాయి నుంచి మండలం, జిల్లా స్థాయి వరకు నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. అక్టోబర్ 21వ తేదీన లక్షలాది మంది విద్యార్థులతో హైదరాబాద్‌లో ఓ మహాదీక్ష చేయబో తున్నామన్నారు. అప్పటిలోగా కేసీఆర్ ప్రభుత్వం చట్టాన్ని ఉపసంహరించుకోకపోతే ఈ చట్టమే కేసీఆర్ ప్రభుత్వానికి ఎలా ఉరితాడుగా పేనాలో తాము చూపిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీవర్గాలు, అగ్రకులాల నిరుపేదల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేలా కేసీఆర్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. బడుగులకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే రాష్ట్రంలో ఐదు ప్రైవేటు యూనివర్సిటీ

స్వచ్ఛంద సేవలో... మహిళా మణులు..

- సేవ చేసేందుకు మా వంతు కృషి చేస్తాం...

- టి.ఆర్.కె ట్రస్ట్ లో చేరిన 700 మంది మహిళలు..

వేములవాడ, సెప్టెంబర్ 29 (నేటినిజం ప్రతినిధి):ప్రజలకు సేవ చేసేందుకు మహిళామణులు టి ఆర్ కే ట్రస్టుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మంగళవారం వేములవాడ లోని పలు వార్డుల నుంచి, మహిళా గ్రూపులో నుంచి 700 ల మంది మహిళలు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు టి ఆర్ కే ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ ఆధ్వర్యంలో ట్రస్ట్ లో చేరారు.

పట్టణంలోని అంబేద్కర్ నగర్, శాస్త్రి నగర్, గాంధీ నగర్, న్యూ అర్బన్ కాలనీ, రామ్ మందిర్ వీధి, మోచివాడ, ముదిరాజ్ వీధి, ఉప్పుగడ్డ వార్డుల నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ట్రస్ట్ లో చేరారు.

ఈ సందర్భంగా వారికి ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ చేతుల మీదుగా సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ మాట్లాడుతూ నేను సంపాదించిన దాంట్లో ఎంతోకొంత నా పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి టి ఆర్ కె ట్రస్టును నెలకొల్పి నిరుపేదలకు నా వంతు సహాయం చేస్తున్నాం అని తెలిపారు. అలాగే ట్రస్టు సేవలను పట్టణం కే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలకు కూడా విస్తరించాలని ఉద్దేశంతో స్వచ్ఛందంగా సేవ చేసే వారిని చేర్చుకుంటున్నామని తెలిపారు. టి ఆర్ కే ట్రస్టులో చేరి సేవ చేసేందుకు ప్రత్యేక సమయం కేటాయించి ముందుకు వస్తున్న మహిళామణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్హతగల నిరుపేదల అందరికీ మా ట్రస్ట్ సేవలు నిరంతరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు కుమ్మరి శంకర్, మొట్టల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాయిని శేఖర్, టి ఆర్ కె ట్రస్ట్ వర్కింగ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నూతన అధ్యక్షునిగా కత్తి కనకయ్య

వేములవాడ, సెప్టెంబర్ 29 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో మంగళవారం గ్రామ గౌడ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .అధ్యక్షునిగా కత్తి కనకయ్య గౌడ్ ,ఉపాధ్యక్షుడు గా పర్వతి వేణుగౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా గాలి పెల్లి అంజయ్యగౌడ్ ,కోశాధికారి గా పచ్చి మట్ల లక్ష్మీరాజం గౌడ్ , కార్యవర్గ సభ్యులుగా పచ్చి మట్ల ఎర్ర తిరుపతి గౌడ్ , పర్వతి శ్రీనివాస్ గౌడ్ , గాలి పెల్లి శ్రీనివాస్ గౌడ్ ,పచ్చి మట్ల శ్రీధర్ గౌడ్ కట్ట రమేష్ గౌడ్ ,మంద అజయ్ గౌడ్ , గాలి పెల్లి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు .వీరికి రుద్రవరం ఎంపి టి సి గాలి పెల్లి సువర్ణ స్వామి గౌడ్ అభినందించారు .

స్వచ్ఛంద సేవకుడికి సన్మానం

వేములవాడ, సెప్టెంబర్ 29 (నేటినిజం ప్రతినిధి):నిత్యం ప్రజాసేవకై పరితపిస్తూ, లాక్ డౌన్ లో నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి స్వచ్ఛంద సేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్న టి ఆర్ కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆర్యవైశ్య సంఘం నాయకులు, విశ్వబ్రాహ్మణ, మున్నూరు కాపు గ్రామ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.

అనంతరం ట్రస్ట్ లో మా వంతు స్వచ్ఛంద సేవ చేసేందుకు మా వంతు కృషి చేస్తామని ట్రస్టులో సభ్యత్వ నమోదు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, ముకాస నాయకులు, టి ఆర్ కే ట్రస్ట్ డైరెక్టర్ లు కుమ్మరి శంకర్, మొట్టల మహేష్, ప్రధాన కార్యదర్శి నాయిని శేఖర్, టి.ఆర్.కె వర్కింగ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖజానానింపుకునేందుకే

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్

వేములవాడ, సెప్టెంబర్ 29 (నేటినిజం ప్రతినిధి):కరోనా కష్టకాలంలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు మనోధైర్యం కల్పించాల్సిన ప్రభుత్వం ఖజానా నింపుకునేందుకు ఎల్ ఆర్ ఎస్ ను విధించిందని రాజన్న సిరిసిల్ల బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరోపించారు .మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపుమేరకు వేములవాడ పట్టణ తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా చేశారు .ఎల్ ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పేరుతో పేదలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన మండిపడ్డారు . వెంటనే ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మండల రూరల్ ఎంపిపి బండ మల్లేష్ యాదవ్ ,కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు,బిజెపి నాయకులు సంటి మహేష్ ,మహంకాళి శ్రీనివాస్ ,రామతీర్థం హరీష్ తదితరులు పాల్గొన్నారు

కొత్త రెవెన్యూ చట్టానికి ప్రజల్లో భారీ మద్దతు

కల్లూరులో పెద్ద ఎత్తున మహిళల ర్యాలీ

ఖమ్మం, సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): నూతన రెవెన్యూ చట్టానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు జేజేలు పలుకుతున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. చట్టానికి మద్దతుగా రైతన్నలు ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ర్యాలీలు నిర్వహించారు. నేడు మేము సైతం అంటూ మహిళా లోకం ముందుకొచ్చింది. జిల్లాలోని సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని కల్లూరు మండల కేంద్రంలో రెవెన్యూ నూతన చట్టాన్ని మద్దతుగా మహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మహిళలు ప్రదర్శనగా ర్యాలీ నిర్వహించారు. నూతన చట్టం వల్ల భూ సంబంధిత సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఏర్పడిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట వీరయ్య మాట్లాడుతూ.. నూతన చట్టం రైతులకు వరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా భూములకు సంబంధించి పంచాయతీలు కొనసాగుతూనే ఉండేవని, నూతన రెవెన్యూ చట్టం ద్వారా ఆ సమస్యకు ఒక పరిష్కారం ఏర్పడిందని చెప్పారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో నూతన రెవెన్యూ చట్టం తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, రైతులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు.

సాంకేతికి భవన్‌ను ముట్టడించిన విద్యార్థులు

హైదరాబాద్, సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): నగరంలోని సాంకేతిక విద్యా భవన్ ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులను ప్రమోట్ చేసిన విధంగానే తమను కూడా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేస్తూ.. ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సాంకేతిక భవన్‌ను పాలిటెక్నిక్ విద్యార్థులు ముట్టడించారు. కోవిడ్ నేపథ్యంలో పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముట్టడికి ప్రయత్నించిన విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడి వాతావరణం ఉద్రిక్తంగా మారింది. పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరువురి ఘర్షణలో విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయారు. విద్యార్థులను అరెస్ట్ చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరళ్లించారు.

నగరంలో డ్రగ్స్ ముఠా అరెస్ట్

హైదరాబాద్, సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): నగరంలో మరో డ్రగ్స్ ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 155 గ్రాముల నిషేధిత హషీస్ ఆయిల్‌ను కలిగి ఉన్న ఐదుగురిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బోయిన్‌పల్లి, మల్కాజ్‌గిరి ఏరియాల్లో నిందితులు డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారు. సాయిరెడ్డి, విక్రమ్ అనే ఇద్దరు వ్యక్తుల నుంచి.. కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. కాగా, సాయిరెడ్డి, విక్రమ్ పరారీలో ఉన్నారు. అరెస్టయిన వ్యక్తులు డ్రగ్స్ కు బానిస అయినట్లు పోలీసులు తెలిపారు. అరకు ఏజెన్సీ ప్రాంతాల నుంచి హషీస్ ఆయిల్‌ను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం.

వరద ప్రాంతాల్లో వైకాపా నేతల పర్యటన

గత ప్రభుత్వ పాపాలే అన్న అవినాశ్

విజయవాడ, సెప్టెంబర్29(ఆర్ఎన్ఎ): గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గంలోని వరద ముంపు ప్రాంతాలలో ఎమ్మెల్యే మేరుగ నాగార్జున పర్యటించారు. నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. అధికారులతో సమీక్ష సమావేశవ ంయ్యారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నామన్నారు. నష్టపోయిన ఏ ఒక్క రైతుకు ఇబ్బంది రానివ్వమన్నారు. ప్రతి బాధితుడికి నష్టపరిహారం అందజేస్తామన్నారు. గత వరద సాయం ఆలస్యమైన మాట వాస్తవమేనని మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ఇదిలావుంటే గత ప్రభుత్వం కట్టిన రిటైనింగ్ వాల్ నిరుపయోగంగా మారిందని, నిర్మాణం నాసిరకంగా కట్టడం వల్ల ఈ రోజు వాల్ ఉన్నా నీళ్లు లోపలకు వస్తున్నాయని వెఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్ మండిపడ్డారు. భారీ వర్షాలు, వరదలకు విజయవాడలో నీటమునిగిన కృష్ణలంక ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. కృష్ణా కరకట్ట ప్రాంతంలో నీటి మునిగిన 15వ డివిజన్‌లో పర్యటించిన దేవినేని మీడియోతో మాట్లాడారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు ప్రకాశం బ్యారేజ్‌కి వచ్చి చేరుతుందని, బ్యారేజ్ నుంచి నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారని తెలిపారు. క్రమంగా వస్తున్న వరద ప్రవాహం తగ్గుముఖం పడుతుందని పేర్కొన్నారు. ప్రజల్ని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

హృద్రోగాల చికిత్స కన్న నివారణే ప్రధానం

(29 సెప్టెంబర్ 'వరల్డ్ హార్ట్ డే' సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 17.9 మిలియన్ల ప్రజలు హృదయ నాళ సంబంధ వ్యాధుల (కార్డియోవాస్కులర్ డిసీజెస్, సివిడి) బారిన పడుతున్నారని, ప్రపంచ మరణాల్లో 31 శాతం గుండె జబ్బుల కారణంగానే జరుగుతున్నాయని, వీరిలో 75 శాతం దిగువ మరియు మధ్య తరగతి జనాల్లో నమోదు అవుతున్నాయని అంచనా వేశారు. హృదయం మరియు హృదయ రక్తనాళాల సంబంధించిన రుగ్మతలను సివిడి వ్యాధులు'గా పిలుస్తారు. కాన్సర్, మలేరియా, హెచ్ఐవి-ఎయిడ్స్ మరణాల కన్న గుండె పోటు, హార్ట్ స్ట్రోక్, హార్ట్ ఫెయిల్యూర్ వంటి గుండె జబ్బులతో ఎక్కువ మరణాలు జరుగుతున్నాయనేది వాస్తవం. గుండె సంబంధ వ్యాధుల్లో ఇస్కిమిక్ గుండె జబ్బు, సెరిబ్రోవాస్కులర్, ర్యుమాటిక్ గుండె జబ్బు, హైపర్‌టెన్స్వ గుండె జబ్బు, కార్డియోమయోపతి, ఏట్రియల్ ఫైబ్రిల్లేషన్, పెరిఫెరల్ వాస్కులర్ జబ్బులు, ఎండోకార్డిటిస్ లాంటి పలు హృదయ నాళ సంబంధ (సివిడి) వ్యాధులు అతి ముఖ్యమైనవి. పొగాకు ఉత్పత్తుల వాడకం, అనారోగ్య ఆహారపు అలవాట్లు, పండ్లు కూరగాయలు సరిగా తీసుకోకపోవడం, ఆల్కహాల్ అతిగా తీసుకోవడం, తగు శారీరక వ్యాయమం లేకపోవడం, అసంబద్ధ జీవనశైలి, గాలి కాలుష్యం వంటి కారణాల వల్ల రక్తపోటు (బిపి), మధుమేహం, స్థూలకాయం, గుండెపోటు, గుండె ఆగిపోవడం మరియు స్ట్రోక్‌లతో ప్రాణాపాయంలో పడుతున్నారు విశ్వ జనులు.

గుండె సంబంధ సివిడి వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశ్యంతో ప్రతి ఏటా 29 సెప్టెంబర్ రోజున విశ్వవ్యాప్తంగా "ప్రపంచ హృదయ దినం లేదా వరల్డ్ హార్ట్ డే" నిర్వహించుకోవడం జరుగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహాయంతో 2016 నుండి గ్లోబల్ హార్ట్ ఇనిషియేట్యువ్ (ప్రపంచ గుండె చొరవ) కార్యక్రమం ద్వారా హృదయ సంబంధ వ్యాధుల నివారణ మరియు నియంత్రణ ప్రయత్నాలు విశ్వవ్యాప్తంగా ముమ్మరంగా జరుగుతున్నాయి. వీటిలో భాగంగా వివిధ దేశాల్లో పొగాకు ఉత్పత్తుల నియంత్రణ, లవణ వాడకాన్ని తగ్గించే ప్రయత్నాలు మరియు గుండె ఆరోగ్య పరిరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవడం అనే అంశాలలో తగు చర్యలు తీసుకొంటారు. గుండె జబ్బుల చికిత్సకు సంబంధించిన వైద్య బృందాలకు కనీక శిక్షణ ఇవ్వడం, గుండెపోటుకు సత్వర చికిత్స చేయడం, సివిడి జబ్బులు రాకుండా జాగ్రత్తలను ప్రచారం చేయడం జరుగుతుంది. కోవిడ్-19 మహమ్మారి విజృంభన నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణ పట్ల వైద్య సిబ్బంది (వైద్యులు, నర్సులు, సహాయకులు), జాతీయ స్థాయి వైద్య ఆరోగ్యశాఖ, స్వచ్ఛంధ సంస్థలు, వ్యక్తులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ముఖ్యంగా హృదయ సంబంధ వ్యాధులతో అతి జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

కరోనా సోకిన ప్రతి ఐదుగురిలో ఒకరికి గుండె జబ్బులు సర్వసాధారణంగా కనిపించడం మరియు మరణించిన వారిలో హృదయ సంబంధ సమస్యలు కారణం కావడం జరుగుతోంది. కరోనా నుండి బయట పడిన వారిలో కొంత కాలం హృదయ సంబంధ సమస్యలు వెన్నాడడం గమనిస్తున్నాం. జీవనశైలి అజాగ్రత్తలతో బిపి తగ్గడం, బ్లడ్ షుగర్ తగ్గడం, కొలెస్టరాల్ నియంత్రణలో లేకపోవడం, బరువు పెరగడం లాంటి రుగ్మతలు కూడా కలుగుతాయి. హృదయాన్ని గుండెలో పెట్టుకొని అతి జాగ్రత్తగా మన జీవనశైలిని సకారాత్మక దిశలో మార్పు చేసుకుంటూ, గుండె బలాన్ని పెంచుకొనుటలో దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది. పోగాకు, మద్యం వాడకాలను నిషేధించడంతో పాటు గాలి కాలుష్యాన్ని తగ్గించే చర్యలను ప్రభుత్వాలు కఠినంగా అమలు చేయుటతో హృదయ ఆరోగ్యం సంరక్షించబడుతుంది. విశ్వ మానవాళి దీర్ఘకాలం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడానికి (హృదయ సంబంధ వ్యాధులు రాకుండా) ఆరోగ్యకర పోషకాహారం, పొగాకు వాడకపోవడం, ఆల్కహాల్‌కు దూరంగా ఉండడం, నిత్యం శారీరక వ్యాయామం (కనీసం 30 నిమిషాలు) చేయడం లాంటి జీవనశైలి మార్పులను అలవర్చుకోవాలి. ప్రపంచ హృదయ దినం రోజున పరుగు పోటీలు, మారథాన్లు, నడక, గుండె పట్ల అవగాహన, శారీరక వ్యాయామం, సైన్స్ ప్రదర్శనలు, ఉచిత బిపి మరియు షుగర్ చెకప్‌లు, ఉచిత వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలి.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి లక్షలో 235 మంది గుండె సంబంధ వ్యాధులతో మరణించగా, ఇండియాలో 272 మరణాలు సంభవిస్తున్నాయి. పాశ్చాత్య దేశాల్లో 70 లోపు వయస్సుగల వారు 23 శాతం మరణించగా, ఇండియాలో 52 శాతం గుండె జబ్బుల కారణంగా మరణాలు నమోదు అవుతున్నాయి. 1990లో ఇండియాలో 23.3 మిలియన్ల మరణాలు గుండె వ్యాధుల వల్లనే జరిగాయని, 2010లో 59 శాతం పెరిగి 37 మిలియన్ల మరణాలు నమోదైనాయనే వాస్తవం భయాన్ని కలిగిస్తున్నది. పంజాబ్, కేరళ మరియు తమిళనాడుల్లో ప్రతి లక్ష జనుల్లో 5000 మందికి గుండె జబ్బులు కనిపిస్తున్నాయి. గుండె జబ్బుల కారణ మరణాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక మరియు గుజరాత్‌లలో జాతీయ సగటు కన్న అధికంగా నమోదవుతున్నాయి. ఈశాన్య భారత దేశంలో హృద్రోగాల సమస్య కొంత తక్కువగానే ఉంది. భారత ప్రజలలో అవగాహనాలేమి, తగు జీవనశైలి లోపం, పర్యావరణ కాలుష్యాల ఫలితంగా 54.5 మిలియన్ల ప్రజలు హృద్రోగాలతో బాధ పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం ఇండియాలో గుండె సంబంధ వ్యాధుల కారణంగా ఒక దశాబ్ద కాలంలో 237 బిలియన్ డాలర్ల ఉత్పత్తి కోల్పోవడం జరుగుతోంది. భారతీయుల్లో గుండెకు సరిగా రక్త సరఫరా జరుగని కారణంగా వచ్చే ఇస్కిమిక్ హార్ట్ జబ్బు వల్ల అధిక మరణాలు సంభవిస్తున్నాయని తేలింది. ఆర్థిక సామాజిక వెనుకబాటుతనం కూడా హృద్రోగ సమస్యలతో విడిదీయరాని సంబంధాన్ని కలిగి ఉంది. హృదయ సంబంధ వ్యాధులను ముందు జాగ్రత్తలు తీసుకుంటూ నిరోధించడం ప్రధానమని గుర్తుంచుకోవాలి. గుండె జబ్బులను తొలి దశలోనే గుర్తించడం, సంప్రదాయ మరియు ఆధునిక చికిత్సలతో నయం చేయడం, వైద్య సదుపాయాలను పేదలకు అందుబాటులో ఉంచడం లాంటివి భవిష్యత్ తరాలను గుండె జబ్బుల నుండి కాపాడుతాయి. పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగాల కారణంగా పలు ఆరోగ్య సమస్యలు భారత ప్రభుత్వ యంత్రాంగానికి సవాలుగా నిలుస్తున్నాయి. ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు, పలు సంస్థలు గుండె సంబంధ అనారోగ్యాలను ఆదిలోనే అదుపు చేస్తూ, ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలని కోరుకుందాం. ప్రతి ఒక్కరు గుండెను గుండెలో పెట్టుకొని భద్రంగా చూసుకునేందుకు అవసరమైన జీవనశైలి మార్పులను చేసుకుంటూ హృద్రోగాలను దూరం పెడదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

డిఫెన్స్ ఇండియా స్టార్టప్ ఛాలెంజ్-4 పీఎంఏ మార్గదర్శకాల విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29: డిఫెన్స్ ఇండియా స్టార్టప్ ఛాలెంజ్-4 (డీఐఎస్‌సీ-4) లాంచ్ ఫంక్షన్ సందర్భంగా ఐడెఎక్స్ (ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్) కోసం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ అప్రూచ్ (పీఎంఏ) మార్గదర్శకాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం విడుదల చేశారు. కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్ పాల్గొన్నారు. 'డిఫెన్స్ ఇండియా స్టార్టప్ ఛాలెంజ్-4 గత ఎడిషన్ల కంటే ముందు ఉంటుందని, దేశంలో సృజనాత్మకత, అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. అలాగే ఐడెక్స్4 ఫౌజీ చొరవ కార్యక్రమంలో మా సిబ్బంది భాగస్వామ్యాన్ని ధ్రువీకరిస్తుందని' రాజ్‌నాథ్ పేర్కొన్నారు. రక్షణలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వివిధ రంగాల నుంచి పాల్గొనేలా వాతావరణాన్ని సృష్టించినందుకు రక్షణ మంత్రిత్వశాఖతో సహా వాటాదారులందరినీ మంత్రి అభినందించారు.రక్షణ రంగాన్ని ధృడంగా, స్వావలంబన సాధించే దిశలో ప్రభుత్వరంగంతో పాటు ప్రైవేటు రంగం సైతం ఇందులో పాల్గొనాల్సిన అవసరం ఉందని అర్థం చేసుకున్నామని, ఈ విషయంలో కొన్ని విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ప్రైవేటు రంగాలతో భాగస్వామ్యం, సాంకేతిక బదిలీ, 74శాతం ఎఫ్‌డీఐ ఆమోదం, ఇటీవల విడుదల చేసిన 101 వస్తువుల ప్రతికూల జాబితా అందులో భాగమని చెప్పారు. అలాగే సోమవారం ప్రారంభించిన 'డిఫెన్స్ అక్విజిషన్ పొజిషన్-2020'ను సైతం ప్రస్తావించారు. ఇందులో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించేందుకు సంబంధించిన నిబంధనలున్నాయన్నారు. 'ప్రతిభకు, దాని డిమాండ్‌కు కొరత లేదు. ఉమ్మడి వేదిక లేకపోవడంతో వారు ఉమ్మడిగా కలవలేకపోయారని, ఐడెక్స్ ఈ ఖాళీని భర్తీ చేయడంలో విజయం సాధించిందని' చెప్పారు.

హరితహారంలో పోలీసు శాఖ పాత్ర అభినందనీయం

కరీంనగర్, సెప్టెంబర్ 29 (నేటినిజం ప్రతినిధి):: భావి తెలంగాణాకు బంగారు ఆస్తి హరితహారమని బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సీటీసీలో యాదాద్రి విధానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. లా ఆండ్ ఆర్డర్ కాపాడడమే కాకుండా పలు వినూత్న కార్యక్రమాలతో కరీంనగర్ పోలీసులు ఉనికి చాటుకుంటున్నారని మంత్రి ప్రశంసించారు. గతంలో మియావాకీ ఫేజ్ వన్ కింద పన్నెండున్నర వేల మొక్కలు నాటిన ఖాకీలు.. ఫేజ్ టూకి సిద్ధమయ్యారు.

మంత్రి కమలాకర్ చేతుల మీదుగా జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో ఈ కార్యక్రమం

మంగళవారం ప్రారంభించారు. ఎకరం పావు భూమిలో 14,800 మొక్కలు నాటడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఫేజ్ టూని ప్రారంభిస్తూ మంత్రి గంగుల మొక్కలు నాటారు. మంత్రితోపాటు... పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. యాదాద్రి విధానంలో ఇప్పటికే నాటిన మొక్కలను పరిశీలించారు. కరీంనగరాన్ని చక్కటి వనంగా పోలీసులు మారుస్తున్నారని మంత్రి అన్నారు.

చక్కటి వనాలను కరీంనగర్ పోలీసులు కానుకగా ఇస్తున్నారని మంత్రి ప్రశంసించారు. మంత్రి గంగుల కమలాకర్ ప్రోత్సాహంతో, అధికారుల సహకారంతో ప్లాంటేషన్ ను విజయవంతంగా కొనసాగిస్తున్నామని సీపీ కమలాసన్ రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, కలెక్టర్ శశాంక, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎంజే అక్బర్, మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, సుడా ఛైర్మన్ జీవీ రామక్రిష్ణారావు, కమిషనర్ క్రాంతి, ట్రైనీ ఐపీఎస్ రష్మీ, ట్రైనీ ఐఏఎస్ అంకిత్, కొత్తపల్లి మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం..

వేములవాడ, సెప్టెంబర్ 29 (నేటినిజం ప్రతినిధి):చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన బుర్ర శ్రీనివాస్ గౌడ్ ను బండపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గం వారు మంగళవారం శాలువాలతో సన్మానించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జ్ మాట్లాడుతూ పాత్రికేయులు నిష్పాక్షపతంగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసారపు గంగాధర్ గౌడ్ వార్డు సభ్యులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కతిజ, నాయకులు గడ్డం సంజీవరెడ్డి, మహంకాలి దాసు, గ్రామ పంచాయతీ సిబ్బంది మల్యాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు,

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.